
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం | 06 | జూన్ | 2025 | పేజీలు: 15



## సకల హంగులతో ముస్తాబైన రైతు మేళా

### ఆధునిక వ్యవసాయ శిక్షణకు శ్రీకారం

ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రి పొన్నం

ముఖ్య అతిథులుగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు బండిసంజయ్, తుమ్మల, పొన్నం, శాస్త్రవేత్తలు

**హుస్నాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి):** రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆధునిక యాంత్రీకరణనను అంది పుచ్చుకొని దండగలా మారిన వ్యవసాయాన్ని పండగల చేసుకోవాలనే సంకల్పంతో మంత్రి పొన్నం ప్రభాకర్ కిసాన్ మేళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మూడు రోజులపాటు కొనసాగనున్న రైతు మహోత్సవ కార్యక్రమానికి పదివేల మంది రైతులను సమీకరించేందుకు 100 బస్సులను ఏర్పాటు చేశారు. కిసాన్ మేళాకు హాజరయ్యే అన్నదాతలకు వ్యవసాయ,ఉద్యానవన, పశువర్ధక, పట్టు పరిశ్రమ, మత్స్యశాఖ,అధునాతన టెక్నాలజీ పై 134 స్టాల్స్ ను ఏర్పాటు చేసి ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజర్స్, శాస్త్రవేత్తలు వ్యవసాయ కాలేజీల ప్రొఫెసర్లచే నేరుగా ..మిగతా 2లో

## భూ భారతితో మీ భూ సమస్యలన్నీ పరిష్కారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. గురువారం పఠాన్ చెరువు మండలం, క్యాసారం గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు.

### ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి

రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






**సంగారెడ్డి, జూన్5 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలులో పారదర్శకత, సమర్ధత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. గురువారం పఠాన్ చెరువు మండలం, క్యాసారం గ్రామం లో నిర్వహించిన భూభారతి రెవిన్యూ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ..మిగతా 2లో

## ప్లాస్టిక్ కాలుష్యం అంతం చేద్దాం

కలెక్టర్ విజయేందిర బోయి

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మయూరి ఎకో పార్క్ వద్ద రహదారి వెంబడి అటవీ శాఖ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేత

పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అధికారులు, విద్యార్థులు



**మహబూబ్ నగర్ జూన్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** పర్యావరణం, మానవాళి మనుగడకు హాని కలిగించే ప్లాస్టిక్ కాలుష్యంను అంతం చేద్దాం అని జిల్లా కలెక్టర్ వి జయేందిర బోయి ..మిగతా 2లో

## పెండింగ్ ఆయకట్టు భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జూన్ 05(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు ..మిగతా 2లో





## ధాన్యం దిగుమతి మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**కల్వకుర్తి జూన్5 (ప్రజా జ్యోతి):** రైతుల నుండి స్వీకరించిన వడ్లను మిల్లింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని సద్గురు రాఘవేంద్ర పారాబైల్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజుకు ఎంత ధాన్యం వస్తుంది, ఎంత మొత్తంలో వచ్చిన వరి ధాన్యాన్ని బియ్యం మారుస్తూన్నారని కలెక్టర్ అడిగి ..మిగతా 2లో

# సకల హంగులతో ముస్తాబైన రైతు మేళా

మొదటి పేజీ తరువాయి...

అవగాహన కల్పించనున్నారు. 1500 మంది రైతులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు సిట్టింగ్ చైర్స్ ఏర్పాటుచేసి ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా సంబంధిత అంశాలపై నిపుణులచే అవగాహన వర్క్షాప్ నిర్వహించనున్నారు. రైతులకు అర్థమయ్యే రీతిలో డెమో చూపించిన పాటు, నూతన వంగడాలు, వ్యవసాయ పనిముట్లు వాటి వాడకం తీరు వ్యవసాయ నిపుణులచే వివరించనున్నారు. రైతు మహోత్సవానికి హాజరయ్యే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# పెండింగ్ ఆయకట్టు భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ సకాలంలో పూర్తి చేయాలని అన్నారు.రైతులు పంట సాగు ప్రారంభించే ముందే భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. వచ్చే రెండు వారాల్లోగా ఫీల్డ్ సర్వే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.భూసేకరణ ప్రక్రియకు సంబంధించిన పురోగతిని ప్రతి వారం నివేదిక సమర్పించాలని సూచించారు.భూసేకరణ ప్రక్రియలో ఇప్పటికే అవార్డుల దశకు చేరుకున్న వాటిని వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించారు.రైతులను ఒప్పించి భూసేకరణ ప్రక్రియను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు.సర్వే చేసేందుకు సర్వే ల్యాండ్, ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్ఈ రహీముద్దీన్,అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి



మొదటి పేజీ తరువాయి...

తెలుసుకున్నారు. మిల్లులో ఉన్న బియ్యం నిల్వలను పరిశీలించారు. పెండింగ్ ఉన్న సీఎంఆర్ రైస్ ను వెంటనే ఎఫ్ సి ఐ కి తరలించాలని యాజమాన్యానికి కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని దిగుమతి చేసుకున్నారా, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లులో ఏమైనా తరుగు తీస్తున్నారా అని కలెక్టర్ 3 ఆరా ప్రవేశంతో వర్షాలు5ముందస్తుగానే రుతు పవనాల ప్రవేశంతో వర్షాలు కురుస్తున్నందున ధాన్యాన్ని వెంటవెంట దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే వర్షాల వల్ల తడిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఇప్పటికే 90 శాతానికి పైగా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తయ్యిందని, చివరి దశలో మిగిలిన ధాన్యం నిల్వలను కూడా సకాలంలో దిగుమతి చేసుకుని సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ ప్రక్రియను చేయాలని ఆదేశించారు. మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునే విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, తహసిల్దార్ ఇబ్రహీం, మిల్లు యజమాని రమేష్ బాబు, తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యం అంతం చేద్దాం



మొదటి పేజీ తరువాయి...

అన్నారు. నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకం నిర్మూలించి పర్యావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని ఆమె అన్నారు.

గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మయూరి పార్క్ వద్ద రహదారి వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించే డ్రైవ్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా అధికారులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అధికారులు, విద్యార్థులు మయూరి ఎకో పార్క్ వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేసే కార్యక్రమం లో పాల్గొని ప్లాస్టిక్ వ్యర్థాలు ట్రాక్టర్ లో వేయడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి ఎకో పార్క్ లో నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణం దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ సంవత్సరం ప్లాస్టిక్ ను జయిద్దాం అనే థీమ్ తో ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి మాన ఆరోగ్యం కు చాలా ప్రమాదకరమని, ప్లాస్టిక్ వినియోగం అంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ప్లాస్టిక్ వాడటం వల్ల చాలా నష్టాలు ఉన్నాయని తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి, ఆహార భద్రతకు ముప్పు కలిగిస్తుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలోకి వెళ్లడం వల్ల సముద్ర జీవులు మరణిస్తాయి, ఆహార గొలుసులో విష పదార్థాలు చేరతాయని, ప్లాస్టిక్ వస్తువులు కుళ్ళిపోవడానికి చాలా సమయం పడుతుంది, ప్లాస్టిక్ కణాలు మట్టి, నీరు, ఆహారంలోకి చేరి మానవులకు హాని కలిగిస్తాయని తెలిపారు

ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయన్నారు. ఇది నేల యొక్క సారవంతతను తగ్గిస్తుంది, నీటి వనరులను కలుషితం చేస్తుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ పారవేసేటప్పుడు వెలువడే గ్యాసులు వాతావరణ కాలుష్యానికి కారణమవుతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్ర జీవులు తింటే అవి విషపూరితమవుతయనిని, మరణిస్తాయని అన్నారు. ప్లాస్టిక్ సముద్ర జీవుల ఆవాసాలను నాశనం చేస్తుందని అన్నారు. ప్లాస్టిక్ కణాలు మన ఆహారంలో మరియు నీటిలో చేరి మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని, ఇది క్యాన్సర్, హార్మోన్ల అసమతుల్యత ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని అన్నారు.

**ఆహార భద్రతకు ముప్పు:**

ప్లాస్టిక్ కాలుష్యం ఆహార వనరులను కలుషితం చేయడమే కాక ఆహార భద్రతకు ముప్పు కలిగిస్తుందని అన్నారు.

ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణ వ్యవస్థల సామర్థ్యాన్ని తగ్గిస్తుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని

ప్లాస్టిక్ సంచులు, బాటిళ్ళు, ఇతర ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని తెలిపారు.

పునర్వినియోగం చేయదగిన వస్తువులను వాడాలని అన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను సరిగ్గా పారవేసి,రీ సైకిల్ చేయాలని అన్నారు.ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని పిలుపు నిచ్చారు ఒకసారి ఉపయోగించి పారవేసే తక్కువమందం గల సింగల్ యూస్ ప్లాస్టిక్ ను నిరోధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ప్రజలు భాగస్వాములై ప్రభుత్వానికి సహకరించనాడే లక్ష్యాన్ని సాధిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులకు పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన వారికి మెమెంటో లు కలెక్టర్ అంద చేశారు. పర్యావరణ కాలుష్య మండలి ద్వారా జూట్ తో తయారు చేసిన బ్యాగ్ లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్చర్ల కు బి.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల అధ్యాపకులు సదాశివయ్య స్నేక్ షో ను విద్యార్థులు తిలకించారు.

తొలుత స్టేడియం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం అనే అంశంపై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని డి.ఎఫ్. ఓ సత్య నారాయణ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో డి.ఎఫ్. ఓ సత్య నారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, ఎల్. డి. ఎం కల్య భాస్కర్, పరిశ్రమల శాఖ జీఎం ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో మీ భూ సమస్యలన్నీ పరిష్కారం




మొదటి పేజీ తరువాయి...

పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా అంతకు ముందు గ్రామం లో మొక్కలను నాటారు. జిల్లా వ్యాప్తంగా పచ్చదనం పెంపొందించేందుకు విరివిగా మొక్కలు నాటలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి చట్టం అని అన్నారు. భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూభారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూభారతి చట్టాన్ని, పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల పై ఉందని అన్నారు.





భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలోపారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు . క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూభారతి పథకం ద్వారా భూసంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాల ను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలోరెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్గనైజర్ల చేతుల్లో మోసపోయిన రైతులకు న్యాయం చేయాలి

### మోసపోయిన సీడ్ పత్తి రైతులతో కలిసి విలేఖర్ల సమావేశంలో పాల్గొన్న రంజీత్ కుమార్



**గద్వాల డివిజన్(ప్రజాజ్యోతి)జూన్ 05:** జిల్లా కేంద్రంలోని సీడ్ పత్తి కంపెనీలు ఆర్గనైజర్ల చేతుల్లో మోసపోయిన రైతులకు న్యాయం చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆర్గనైజర్లు అనేక రకాలుగా మమ్మల్ని అన్యాయం చేస్తున్నారని ఫెయిల్ అయ్యాయని శాంపిల్ ప్యాకెట్లు రైతులు తీసుకొని వస్తే వాటిని పరిశీలించగా శాంపిల్ ప్యాకెట్లపై ఎలాంటి కంపెనీల లేబుల్ లేవని మరి ఆ శాంపిల్ ఏ కంపెనీలో తీశారని ప్రశ్నించారు. వాస్తవానికి విత్తన పత్తి ఈ ప్రాంతంలో వచ్చిన నాణ్యత మరెక్కడ రాదని కేవలం ఆర్గనైజర్లు చేసే మోసాల వల్ల, విత్తనాలనుకంపెనీలకు ఇవ్వకుండా సగం కు పైగా బయట మార్కెట్లో లేదా చిన్న కంపెనీలకు అమ్ముకోవడం లాంటి తదితర మోసాల వల్ల కంపెనీలు విసుగు చెందాయని మీరు దీంతో కంపెనీలు ఎక్కడ తరలి వెళ్తాయనెభయంతో రైతుల పోరాటం వల్లనే ఇక్కడి నుంచి విత్తనపత్తి కంపెనీలు తరలి వెళ్తాయనె భ్రమలను కలిగిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న నాయకులకు కమిషన్ ఇవ్వడం కోసం రైతులను అనేక రకాలుగా మోసం చేస్తూ రేట్లు తగ్గిస్తామని రైతులనుబెదిరింపులకు గురిచేస్తూ కొత్త నాటకానికి తెరలేపారని అన్నారు. ఫౌండేషన్ సీడ్ విత్తనాలను ఒక కంపెనీ పేరుపై ఇచ్చి శాంపిల్ ను తీసేటప్పుడు ఏ కంపెనీ పేరు లేని ఒక తెల్లని సంచిలో శాంపిల్ తీసినట్లు ఇస్తున్నారని దానిపై ఎలాంటి కంపెనీపేరు లేబుల్ లేదని దీని వల్ల విత్తనాలనుఫెయిల్ చేసే అవకాశాలు ఎక్కువ శాతం ఉంటుందని ఈ రకమైన దోపిడీ రైతులపై పెను భారంగా మారుతుందని తెలిపారు. మీరిచ్చే ఫౌండేషన్ సీడ్లో బెరుకులు (కల్తీ విత్తనాలు) ఎక్కువఉన్నప్పుడు విత్తనాలు ఫెయిలవుతాయి కదా? దీనికి మీరు ఎందుకు బాధ్యత వహించడం లేదని ప్రశ్నించారు. సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అధ్యక్షతన నిన్న బుధవారం జరిగిన రైతులసమావేశంలో ఇలాంటి వాస్తవాలుబయటపడతాయనెఅసలైన రైతులను పిలవలేదని కేవలం ఆర్గనైజర్లకు చెందిన వారిని మాత్రమేపిలిచారని అన్నారు.

ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా కార్యదర్శి లవన్న గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్ జిల్లా నాయకులు రంగస్వామి అవనిశ్రీ భంగి పరుష మరియు సీడ్ పత్తి రైతులు పాపన్నభీమేష్,నాగన్న,జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి ద్వారా పోలీసులకు గుర్తింపుతో పాటు విధులపట్ల ఉత్సాహం వస్తుంది

### :జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

### ఏఎస్సై నుండీ ఎస్.ఐ గా పదోన్నతి పొందిన అధికారికి అభినందన



**గద్వాల జూన్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగుళాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తు ఏఎస్సై నుండి ఎస్.ఐ గా పదోన్నతి పొందిన ఏం.వెంకటేష్ గౌడ్ ను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు తో పాటు,విధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని,పెరిగిన బాధ్యతను క్రమశిక్షణా యుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు.

# పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 05 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలో పెండింగ్ లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్ లో పట్టణంలోని పెండింగ్ అభివృద్ధి పనులపై మున్సిపల్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో కమిషన్ నిర్వహించారు. పట్టణంలో ఇప్పటికే నిధులు మంజూరై పనులు పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లను ఆదేశించారు. కళాభవన్, మినీ ట్యాంక్ బండ్, అమ్మ చెరువు, నల్లచెరువు అభివృద్ధి పనులను త్వరగా చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో చేపట్టాల్సిన డ్రైనేజీలు, చిట్యాల రోడ్డు, అప్పాయిపల్లి రోడ్డు తదితర పనుల పురోగతిపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్, ఎఈ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

# ప్రవేట్ ఆల్బమ్ సాంగ్ విడుదల చేసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, జూన్ 05 (ప్రజా జ్యోతి):** వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన మణిగిళ్ళ మహేష్ నూతనంగా తయారు చేసిన ప్రాణంగా ప్రేమిస్తే ఆల్బమ్ సాంగ్ ను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. మనిగిళ్ల ప్రొడక్షన్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా ఎన్నో ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్స్ ని తయారు చేస్తున్నానని మీలాంటి వారి సహాయ సహకారాలు ఉండని యువకులు ఎమ్మెల్యేని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే నిరుద్యోగం పేరుతో భవిష్యత్తును అందకారంలోకి నెట్టుకోకుండా యువతరం ఉద్యోగ అన్వేషణతో పాటు ఇలాంటి ఉపాధి అవకాశాలపై దృష్టి సారిస్తే భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. చక్కటి సాంగ్ తయారుచేసిన యువకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కను నాటి పర్యావరణాన్నీ కాపాడాలి

### బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు టి రామాంజనేయులు



**గద్వాల డివిజన్(ప్రజాజ్యోతి) జూన్ 05:** దేశ ప్రధాని నరేంద్ర మోడీపిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిఆదేశానుసారం పాలమూరు పార్లమెంటు సభ్యురాలు అయిన డీకే అరుణమ్మ సూచన మేరకు పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించారు. సందర్భంగాఅమ్మ పేరు మీద ఒక మొక్క అనే నినాదంతోగురువారం గద్వాల పట్టణంలోని డికె. బంగ్లాలోకార్యక్రమం కన్వీనర్ రవికుమార్ఎక్బోటేఆధ్వర్యంలోమొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఈ రోజు పర్యావరణ దినోత్సవం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఈ మొక్కలు నాటే కార్యక్రమం ఆగస్టు 15 తారీకు వరకు మీ పరిధిలోని ప్రాంతాలలో మొక్కలునాటాలని అన్నారు.. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు మంచివాతావరణం జీవన ప్రమాణ రేటు స్వచ్ఛమైన మానవుని యొక్క మనుగడపెరుగుతుంది ప్రతి పౌరుడు కనీసం 3మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉన్నదని చెట్లు ఉండడం వల్ల వాతావరణం మంచి గాలి నీరు వాతావరణం ఆరోగ్యం ఇలా ఎన్నో మంచి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారుఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అక్కల రమాదేవి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవా దాస్ బిజెపి సీనియర్ నాయకులు శ్యామ్ రావ్ డిల్లవాల కృష్ణ డబ్బిలేటినరసింహా మోహన్ రెడ్డి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో చిన్నారి మృతి



**నాగర్ కర్నూల్, జూన్ 05 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని శ్రీ పురం గ్రామంలో చిన్నారి హర్షిత పాము కాటుకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు నగదు చెల్లింపు



**వనపర్తి ప్రతినిధి, జూన్ 05 (ప్రజా జ్యోతి):** ఖిల్లా ఘనపురం మండలం మహ్మదుస్సేన్ పల్లి గ్రామానికి 15మంది డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు గురువారం రూ. 23,32,796 నగదును పంపిణీ చేశారు. 2022వ సంవత్సరంలో విఎస్సి ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున నిర్మించిన ఇళ్లకు సంబంధించిన బిల్లులు నేడు మంజూరవడంతో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు నేడు లబ్ధిదారులకు అందజేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. నిరుపేదలైన మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గతంలోనూ రూ 23 లక్షలు ఇవ్వగా, ప్రస్తుతం రూ 23 లక్షలు మంజూరు చేయించి ఇచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శశివర్ధన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**మండల ప్రత్యేక అధికారి మాధవరావు ఎంపీడీవో శైలజ**

**'మొక్కల్ని నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం' ప్రతిజ్ఞ**





**యాచారం, జూన్ 05 (ప్రజాజ్యోతి):** మానవ మనుగడకు దోహదపడుతున్న పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంతో పాటు పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీవో శైలజ అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది మొక్కలు నాటి గ్రామాల్లో ప్రధాన కూడళ్ళలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పరిసరాల పరిశుభ్రతతో పాటు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఇందులో భాగంగా నజ్దిక్ సింగారంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆధ్వర్యంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందన్నారు. లేదంటే భవిష్యత్తు తరాలు అంధకారం అవుతాయన్నారు. "పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటుదాం వాటిని పరిరక్షిస్తాం మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిద్దాం" అంటూ మొక్కల పెంపకం ఆవశ్యకతపై ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఏపీఓ లింగయ్య, పంచాయతీ కార్యదర్శులు, టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలి

**ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తాం**

**భూ భారతి రెవెన్యూ సదస్సు లో జిల్లా అదనపు కలెక్టర్ విజయెందర్ రెడ్డి**



**శామీర్ పేట్, జూన్ 05,(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతులకు సంబంధించిన సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయెందర్ రెడ్డి అన్నారు.

జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం పొన్నాల గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సును కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలని అధికారులకు సూచించారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేసి,సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు ఏ విధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేయాలని,

రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేచేసే విదంగా తెలియజేయాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన

చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తహాసీల్దారు యాదగిరిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీసుల బారి బందోబస్తు

**సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు.**



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జూన్ 5** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని ఓల్డ్ బోయినపల్లి ఆర్ ఆర్ నగర్ లోని ప్రాగా ఆఫీసర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఇండ్ల స్థలాల విషయంలో న్యాయస్థానం హైకోర్ట్ ఉత్తర్వుల మేరకు రెవిన్యూ శాఖ అధికారుల విధులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా రక్షణ విధులు నిర్వహించినట్లు బోయినపల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... ప్రాగా ఆఫీసర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు అదేవిధంగా కొంతమంది కి సంబంధించిన బంధువులకు మధ్య గత 30సంవత్సరాల కు పైగా విభేదాలు ఉండడంతో సొసైటీ సభ్యులు కోర్టులను ఆశ్రయించారు.కాగా ఇటీవల హైకోర్టు ప్రాగా ఆఫీసర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులకే ఆ స్థలం చెందుతుంది అని ఉత్తర్వులు వెలువరించింది. ఈ నేపథ్యం లో బాలానగర్ గిరిధావర్ (ఆర్ ఐ ) నాగమణి పర్యవేక్షణలో ఈ ప్రాంతాన్ని పరిశీలించి సర్వే నిరవహించారు , ఈ మేరకు అక్కడ ఎలాంటి గొడవలు,అవాంచనీయ సంఘటనలు జరగకుండా,సంబందిత రెవెన్యూ అధికారుల విధులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా భారీ పొలిసు బందోబస్తు నిర్వహించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ క్రమమం లో కొందరు అక్కడ గొడవ చేయడానికి ప్రయత్నించారు దీంతో సరైన పత్రాలు ఉంటే లోపలి అనుమతిస్తాము అని లేదంటే చట్ట పరమైన చెర్యలు తప్పవని హెచ్చరించడం తో సదరు వ్యక్తులు వెళ్లిపోయినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో లు శివ శంకర్ , గిరిధర్,లతోపాటు బారి సంఖ్యలో పోలీసులు సిబంది బందోబస్తు నిర్వహించారు

# ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 05 (ప్రజా జ్యోతి)** ఏక్ పెడ్ మా కే నామ్ఎంతో పవిత్ర కార్యక్రమాన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేష్ అన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలి. ఆ మొక్కలో మన అమ్మను చూసుకున్నట్లుగా భావించి మొక్క ఆలనా పాలన చూడాలన్నారు.ఇదీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన కొత్త ప్రచారం ఉద్దేశం. ఈ ప్రచార కార్యక్రమానికి ఆయన హిందీలో 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే పేరు పెట్టారు.జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ 'ఏక్ పేడ్ మా కే నామ్' నినాదం లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో ఎన్ఎస్ఎస్ మరియు ఎకో క్లబ్ ఆద్వర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. చందన మొక్కలను నాటి ప్రతి సంవత్సరం పర్యావరణ దినోత్సవానికి ఒక ప్రత్యేక థీమ్ ఉంటుంది .ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని జయిద్దాం"అనే అంశం లో భాగంగా పర్యవరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలనీ కాలుష్యాన్ని తగ్గించాలంటే... సోలార్ పవర్ ఉత్పత్తి పెంచుకోలనీ, ఇళ్లలో లెడ్ లైట్ల వాడకం పెరగాలనీ, ప్లాస్టిక్ రీసైక్లింగ్ పక్కాగా అమలవ్వాలనీ అడవుల్ని పెంచాలనీ, వ్యవసాయంలో సంప్రదాయ (సేంద్రియ – ఆర్గానిక్ ) వ్యవసాయ పద్ధతుల్ని అమలుచెయ్యాలనీ, ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచాలనీ కొరారు. ఈ కార్యక్రమములో ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ జహేదా బేగం, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీహరి రెడ్డి, శ్రీదేవి, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ నరేందర్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.వృక్షశాస్త్ర విభాగాదిపతి మరియు ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీహరి రెడ్డి పర్యావరణ దినోత్సవ సందర్భంగా జాతీయ స్థాయిలో ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో వివిధ రాష్ట్రాలనుండి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి

### అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలు



**జూన్ 5 గద్వాల (ప్రజా జ్యోతి)** రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని గద్వాల రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని 12 గ్రామాల రైతులు గత తొమ్మిది నెలలుగా శాంతియుతంగా వివిధ రూపాలలో ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. జనవరి నెలలో రైతుల నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంగా ప్రభుత్వం తరఫున మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్ గారు పరిశ్రమను రద్దు చేస్తామని రైతులకు హామీ కూడా ఇచ్చారని అన్నారు కానీ రైతుకు వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉండగా అర్ధరాత్రి కంపెనీ యాజమాన్యం జెసిబిలు కంటైనర్ల సహాయంతో కూలీలను తీసుకువచ్చి ఏకపక్షంగా నిర్మాణానికి పనులు చేపట్టారని విమర్శించారు 20 మందికి పైగా బౌన్సర్లను ప్రైవేటు వ్యక్తులను తీసుకొచ్చి నియంతృత్వంతో పరిశ్రమ పనులను వేగవంతం చేస్తున్నారని విమర్శించారు. శాంతియుతంగా నిరసన చేపట్టడానికి వచ్చిన రైతులపై భౌతిక దాడులకు పాల్పడుతూ అసభ్య పదా జాలంతో దూషించారని విమర్శించారు. రైతులపై దాడులు చేయడమే కాకుండా అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపారని అఖిలపక్ష సామాజిక ప్రజాసంఘాల రాజకీయ పార్టీల నాయకులని బలవంతంగా నిర్బంధంలోకి తీసుకున్నారని విమర్శించారు కావున ప్రజాభిప్రాయానికి విరుద్ధమైన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణా అనుమతులు రద్దు చేసి రైతులపై దాడులకు పాల్పడ్డ కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి రైతులపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, వెంకటస్వామి,

కుర్వా పల్లయ్య, వాల్మీకి, సింగరాజు, మద్దిలేటి, సుభాన్, టవర్ మబ్బుల్, ఆంజనేయులు, జమ్మి చెడు కార్తీక్, బీరెల్లి దానయ్య, నాగన్న, ఉప్పేర్ నరసింహ, శ్యాం ప్రసాద్, భాస్కర్, జోషి, మాణిక్యం, రవి, విజయ్, రాజు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత పౌండేషన్ ద్వారా దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

### టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### హనుమాన్ దేవాలయానికి 5 లక్షల వరకు విరాళం



**కల్వకుర్తి జూన్ 5 (ప్రజా జ్యోతి)** కల్వకుర్తి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు దేవాలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారుఆలయానికి తన వంతుగా 5 లక్షల రూపాయలను విరాళం గా ఇవ్వడంతో అందించినందుకు ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి, శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో...గ్రామ మాజీ సర్పంచ్ పి.లింగారెడ్డి, సీనియర్ నాయకులు అల్వాల్ రెడ్డి బన్నెశ్రీధర్,పి.పరమేశ్వర్,తిరుపతయ్య,లాలయ్య,బాలస్వామి,లింగం శ్రీను,బన్నె శ్రీను,బన్నె మల్లయ్య,బుచ్చిరెడ్డి లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు


# పగిలిన మిషన్ భగీరథ పైపు లైను,త్రాగు నీరు వృథా



**జడ్చర్ల జూన్ 5 (ప్రజా జ్యోతి)** అసలే ఎండాకాలం. తాగేందుకే నీరు దొరకని ఈ సమయంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన మిషన్ భగీరథ పైప్ లైను పగిలి తాగు నీరు వృథాగా పోయింది. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం కొత్తపల్లి శివారులో జరిగింది. మిడ్జిల్ మండలం కొత్తపల్లి శివారులో రెడ్డి కూడా కమాన్ వద్ద 167 జాతీయ రహదారి పక్కల ఉన్న మిషన్ భగీరథ పైపులైను గెట్వాల్ వద్ద పగిలింది దీంతో పెద్ద ఎత్తున నీరు చిమ్మింది.

చాలా సేపు మంచినీరు వృథాగా పోయి... చుట్టపక్కన పంటపొలాలపైన వరదలా నిరు పారింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్వాహకులకు సమాచారమిచ్చారు. పైప్ లైన్ లీకేజీకి కారణం నిర్వాహకుల పర్యవేక్షణ లోపమేనని గ్రామస్థులు ఆరోపించారు.

# క్వాలిటీ సర్టిఫికెట్‌ను పరిచయం చేసిన ఆశీర్వాద్ ఆటా




### ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ

**హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** భారత దేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ లలోపక్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతోషౌణ్యత హామీని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్, అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు.షౌణ్యత హామీ పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగ దారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగ దారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామని అన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని

,గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధా నాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియ జేస్తుందన్నారు.గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్, ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించ బడుతుందని చెప్పారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి



**కల్వకుర్తి జూన్ 5 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణంలోని రైతు వేదిక నందు గురువారం పాలెం కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రాజశేఖర్,రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సంబంధిత అంశాలపై ఎలా సద్వినియోగం చేసుకోవాలీ, ఎలా అందిపుకుచ్చుకోవాలో అవగాహన కల్పించారు.

పంటలకు పురుగు, తెగులు మందుల వాడుకం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ, యూరియా వాడకం తగ్గించి అధిక దిగుబడి సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటి వినియోగం అధికంగా ఉండే ప్రాంతాల్లో పంటలను సాగు చేయడం,పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకట్ రెడ్డి, సురేష్, విస్తరణ అధికారి చందన,రైతులు పాల్గొన్నారు

## ఈ నెల 27న, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశము

**-జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్, జూన్ 05 ప్రజా జ్యోతి** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,నాగర్ కర్నూల్ జిల్లా సర్వసభ్య సమావేశము జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు ఈనెల 27వ తేదీన జిల్లా కేంద్రంలో జిల్లా సర్వసభ్య సమావేశమును నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ మావేశ భవనం నందు ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సర్వసభ్య సమావేశమును ఏర్పాటు చేయడం జరిగిందని కావున నాగర్కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నందు శాశ్వత సభ్యత్వం కలిగిన అందరు సభ్యులు మరియు ప్యాట్రన్, వైస్ ప్యాట్రన్, లైఫ్ అసోసియేట్ సభ్యత్వం కలిగిన సభ్యులందరూ సమావేశమునకు హాజరు కావాలని,సమావేశము నందు రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి జిల్లా చైర్మన్ సూచనలతో కార్యదర్శి రెడ్ క్రాస్ కార్యక్రమాలపై వివరించడం జరుగుతుందని, సభ్యులందరూ ఈ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యొక్క సర్వసభ్య సమావేశానికి విధిగా హాజరై సూచనలు, సలహాలు ఇచ్చి జిల్లా రెడ్ క్రాస్ అభివృద్ధికి సహకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని తెలిపారు.

## భూ సమస్యల్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం

**ఆర్డిఓ అనంతరెడ్డి**

**రెవెన్యూ సదస్సులో భూ సమస్యల దరఖాస్తుల స్వీకరణ**

**భూ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తుల వినతి**





**యాచారం, జూన్ 05 (ప్రజాజ్యోతి):** మొండి గౌరెల్లిలో గురువారం నిర్వహి ంచిన రెవెన్యూ సద స్సులో ఆర్డిఓ అనంతరెడ్డి, తహసి ల్దార్ అయ్యప్ప పాల్గొని గ్రామస్తులు సమర్పించిన దరఖాస్తులను స్వీకరించారు. భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసే 19, 68, 127 సర్వే నెంబర్లలోని అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు వినతిలో కోరారు. ఏళ్ల తరబడిగా భూముల్లో రైతులు భూములు దున్నుకొని జీవనం కొనసాగిస్తున్నారని రైతుల ఎవరికీ పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదని ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు పాస్ పుస్తకాలు లేకపోవడంతో ప్రభుత్వాల ద్వారా పొందే సంక్షేమ పథకాల లబ్ధి వర్తించకపోగా రైతులు సంక్షేమ పథకాల లబ్ధి విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారని విషయాన్ని గమనించాలని కోరారు. అనంతరం 19, 68, 127 సర్వే నెంబర్లలోని అసైన్డ్ భూముల్ని పలువురు గ్రామస్తులతో ఆర్డిఓ పరిశీలించారు. భూముల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. పది రోజుల్లో నేరుగా రైతుల్ని కలెక్టర్ వద్దకు తీసుకెళ్లి తద్వారా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆర్డీవో వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి, నాయకులు మర్పల్లి అంజయ్య, తాండ్ర రవీందర్, పలువురు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈనెల 8న శ్రీ వేణుగోపాలస్వామి

# విగ్రహ ప్రతిష్టాపన

**రేపటి నుండి ప్రారంభం కానున్న కార్యక్రమాలు**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 05 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని యాదవ నగర్ కాలనీలో వెలసిన అతి పురాతనమైన ఎంతో చరిత్ర గల శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో 2021 వ సంవత్సరంలో ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించేసి నేటికి ఐదు సంవత్సరాలలో శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ పునర్ నిర్మాణం అత్యద్భుతంగా పూర్తయింది. పునర్నిర్మాణం చేసినటువంటి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం బహు సుందరంగా తయారైన వేళ భక్తులు శ్రీ వేణుగోపాలుడిని ఎప్పుడు చూస్తామన్న ఉత్సాహంతో ఉన్నారు. ఆ తరుణం రానే వచ్చినట్టుగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ పునర్ ప్రారంభోత్సవం సందర్భంగా రేపటినుండి ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి.

తేది: 06-06-2025 శుక్రవారం రోజు

ఉదయం 6-00 గం□లకు విగ్రహాల ఊరేగింపు,

ఉదయం 8-00 గం౹ఎల నుండి గోపూజ, ధ్వజారోహణము, మంటప ప్రవేశం,

అఖండ దీపారాధన, పుణ్యాహవాచనం, దేవనాంది, మాతృకాపూజ, అంకురార్పణ,

ఆచార్యాది ఋత్విక్వరణము, ప్రధాన దేవతల స్థాపన, జలాధివాసము, వివిధ మంటప దేవతల

స్థాపన, మహాగణపతి యాగము, ప్రసాద నివేదన, మహా మంగళహారతి

సాయంత్రం : వేదపారాయణం, మహామంగళహారతి నిర్వహిస్తారు. తేది: 07-06-2025 శనివారం రోజు

ఉదయం 8-00 గం౹ఎలకు సర్వతోభద్ర మండలపూజ, వాస్తు సహిత నవగ్రహ దేవత ఆవాహనము,నవగ్రహ, వాస్తు దేవతాది హెూమములు తదుపరి స్వామి వారికి మహాస్నపనము,ధాన్యాధివాసము, నివేదన, మహామంగళహారతి సాయంత్రం 6-00 గం౹ఎల వేదపారాయణం,ధార్మిక ప్రవచనం, శయ్యాధి వాసము, పుష్పాదివాసం, మహామంగళహారతి ఇస్తారు. ఆలయ నిర్మాణంలో ప్రధాన ఘట్టమైన శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం తేది: 08-06-2025 ఆదివారం రోజు ఉదయం 5-30 ని□ నుండి ప్రతిష్ఠా హెూమాది కార్యక్రమాలు,తత్వన్యాస, మాతృకాన్యాస, ప్రాణ ప్రతిష్ఠా యాగము. ఉదయం 7-48 ని□లకు మిథున లగ్నమునందు శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ హంపి విరూపాక్ష, విద్యారణ్య మహాసంస్థాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి కరకమలములచే యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ స్థంభం జరుగును.

ఉదయం 11-00 గం□లకు మహాపూర్ణాహుతి

మధ్యాహ్నం 12-00 గం౹ఎలకు అన్నదానం

కావున ఇట్టి కార్యక్రమములో హిందూ బంధువులందరూ పాల్గొని స్వామి

వారిని దర్శించి,తీర్థప్రసాదము స్వీకరించి శ్రీ వేణుగోపాల స్వామి

అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 05 (ప్రజా జ్యోతి):** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలోని జిల్లా న్యాయస్థానంలో పర్యావరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మాత్రమే కాకుండా ప్రతిరోజు కూడా చెట్లను నాటడం వాటిని కాపాడుకోవడం భవిష్యత్ తరాలకు మంచి ప్రకృతిని అందించడం మన అందరి బాధ్యత అని సూచించారు. ఈ సందర్భంగా పచ్చ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని భవిష్యత్తులో ప్లాస్టిక్ భూతం మానవాళికి ఎంతో హాని కలిగిస్తుందని తెలియజేశారు. అడవులలో ప్లాస్టిక్ వస్తువులను విసిరి వేయడం వల్ల వన్య మృగాలు వాటిని తిని అనారోగ్య పాలవుతున్నట్లు వస్తున్న వార్తలను గుర్తు చేశారు. కావున అందరూ కూడా పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కళార్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ కవిత, జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీలత, అడవి అధికారులు విజయ్ రాజు కుమార్, బాల కిష్టమ్మ, న్యాయమూర్తులు కోర్టు సిబ్బంది లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 05 (ప్రజా జ్యోతి)** జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ కర్ణ కుమార్ జిల్లా న్యాయ సేవ సంస్థ మరియు రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ సంయుక్తంగా రంగారెడ్డి జిల్లా కోర్ట్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణ అనేది మన సమాజానికి అత్యంత అవసరం. పర్యావరణ దినోత్సవం సందర్భంగా వృక్షాలను నాటటం, పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించడం వంటి వివిధ కార్యక్రమాలు చేపడతారు. దీనివల్ల పర్యావరణంలో మార్పు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది.మన పర్యావరణాన్ని రక్షించడం అనేది మనందరి బాధ్యత. అందుకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్వినియోగం పెంపొందించడం, జల వనరులను సరిగ్గా వినియోగించడం వంటి చర్యలు తీసుకోవాలి. వాతావరణ మార్పుల నుంచి మనల్ని రక్షించుకోవాలంటే ఈ చర్యలు చాలా కీలకం. ఈ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ పాత్రను గుర్తించి, దానికి తగిన చర్యలు తీసుకోవడం ద్వారా మన భవిష్యత్ తరాలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన పర్యావరణం అందించడం మనకెంతో ముఖ్యం. పర్యావరణ దినోత్సవం మనకు ఈ మహత్తర సందేశం అందిస్తుంది. మనం ప్రకృతి సహజ వనరులను, జీవవైవిధ్యాన్ని కాపాడుకుంటూ, పర్యావరణ పరిరక్షణలో మన బాధ్యతలను గుర్తు చేసుకునే రోజు ఇది. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తనవంతు కృషి చేయడం అనేది మన సమాజం మరియు భవిష్యత్ తరాలకు ఎంతో అవసరం.

ఇట్టి కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ"నేడు మానవుడు తన మేధో సంపత్తితో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని, ప్రపంచవ్యాప్తంగా పలు పరిశ్రమలను నెలకొల్పుతున్నాడు. ఈ పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంతో కోలుకోలేనంతగా వాతావరణం కలుషితమై... పీల్చే గాలి, త్రాగే నీరు, తినే ఆహారం.. అన్నీ కలుషితమవుతున్నాయి. మానవుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతి ప్రసాదించిన వనరులను అవసరానికి మించి వాడుకుంటున్నాడు. ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం వీలైనంతవరకు తగ్గించాలి. షాపింగ్ కి వెళ్ళేప్పుడు క్లాత్ బ్యాగ్ ని తీసుకువెళ్ళాలి. అనవసరంగా నీరు వృధా చేయకూడదు. ఇంట్లో టాప్స్ లీకేజ్ లేకుండా ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ ఉండాలి. నిలువ ఉన్న నీరు వృధాగా పారబోసే బదులు మొక్కలకి పోయాలి" అని అన్నారు.

ఇట్టి కార్యక్రమం లో జడ్జిలు మరియు ఇతర అతిధులు కోర్ట్ ప్రాంగణం లో మొక్కలు నాటారు.

ఇట్టి కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, కక్షిదారులు, ప్యారా లీగల్ వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 14న రమ్య గ్రౌండ్లో మెగా రక్తదాన శిబిరం, పండ్లు, మొక్కల పంపిణీ

### బ్యానర్ ని ఆవిష్కరించిన జనసేన నాయకుడు ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** అడ్వకేట్ వాసుదేవుడు, మెగా అభిమానుల సమక్షంలో ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం విజయానికి సూచికగా ఈ నెల 14వ న రమ్య గ్రౌండ్ లో జరుగు రక్తదాన శిబిరం, పండ్ల, మొక్కల పంపిణీ కార్యక్రమ బ్యానర్ ని బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ మమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు అందే శ్రీరామ మూర్తి, దాసరి రంగారావు జనసేన నాయకులు, కలికినీడి ప్రసాద్, డి.రవీంద్రనాథ్ ఠాగూర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, అడబాల షణ్ముఖ, గడ్డం వీర, అశోక్, సుబ్బు, అనిత గాలి, యాళ శిరీష, వాసుదేవుడు మిత్రబృందం పాల్గొన్నారు.

## ఓ3ం ప్రొఫెషనల్ ఫేషియల్స్ ఇతర ఫేషియల్స్ కంటే మెరుగైన ఫేషియల్

### కార్యక్రమంలో పాల్గొన్న బ్యూటీ పార్లర్ల యజమానులు



**సికింద్రాబాద్, జూన్ 5 ( ప్రజాజ్యోతి ) :** ఓ3ం ప్రొఫెషనల్ ఫేషియల్స్ ఇతర ఫేషియల్స్ కంటే మెరుగైన ఫేషియల్ అని ఓ3ం ప్రొఫెషనల్ హెడ్ వినీత్ కపూర్ అన్నారు. గురువారం సికింద్రాబాద్ పీజీ రోడ్లోని కేఎస్ ప్రొవేషనల్ స్టోర్ (ఎక్స్పీరియన్స్ సెంటర్) లో కాఠియావర్ స్టోర్స్ అధ్వర్యంలో ఓ3ం స్కిన్ సొల్యూషన్ ఫేషియల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఓ3ం ప్రొఫెషనల్ హెడ్ వినీత్ కపూర్ మాట్లాడుతూ... ఓ3ం డెర్మటాలజిస్ట్ పరీక్షించిన ఫార్ముాలానే కాక చర్మ నిపుణుల సహకారంతో తయారు చేసిన ప్రాజెక్ట్ కనుక చర్మానికి రక్షణగా ప్రభావంతంగా ఉంటుందన్నారు. వేపలు, మెలాస్మా, ట్యాన్, డ్రైనెస్ లాంటి చర్మ సమస్యలకు తగిన విధంగాడిజైన్ చేయబడ్డ వేర్వేరు కిట్లు ఓ3ంలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఓ3ం నుండి విద్యూర్ కపూర్తో పాటు కాఠియావర్ స్టోర్స్ యమానులైన మయూర్ దోషి సచిన్ దోషి దేవాంగ్ దోషీ, అనేక మంది బ్యూటీ పార్లర్ల యజమానులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవాలయాల ప్రధాన గడప స్థాపన పూజలు

### ప్రత్యేక పూజలకు హాజరైన ముద్దం నర్సింహా యాదవ్ , కోట నీలిమ , దండుగుల యాదగిరి , జంగయ్య



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .జూన్ .5 ( ప్రజా జ్యోతి )** ఓల్డ్ బోయినపల్లి హస్మత్ పెట్ చౌరస్తా లో గురువారం శివాలయం ,దుర్గా మాత , పోచమ్మ దేవాలయాల నిర్మాణము స్థానిక కాంగ్రెస్ నాయకుడు దండుగుల యాదగిరి ఆద్వర్యంలో జరుగుతున్నాయి ఈ క్రమం లో దేవాలయాల ప్రధాన ద్వారాల గడప పూజలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, 19 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ ,మాజీ మైనంపల్లి హనుమంతరావు, మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ , కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్,సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోట నీలిమ లు ముఖ్య అతిధులుగా ఫల్గుణి ప్రత్యేక పూజలు నిరవహించారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. హిందూ ఆలయాల నిర్మాణాలకు ప్రతి ఒకరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు , దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి అండగా నిలుస్తూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు , ఈ కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ నాయకురాలు దండుగుల అమూల్య,డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్,షహిన్నా,కనకరాజు,ప్రకాష్, సందీప్ ,అర్జున్,ముస్తఫా,అర్జున్,అశోక్,రమాదేవి,విజయలక్ష్మి,( పగతి,సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 05 (ప్రజా జ్యోతి):** జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత అన్నారు. జూన్ 14న జరగబోయే లోక్ అదాలత్ గురించి జిల్లా న్యాయ సేవాధికార సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులు, న్యాయవాదులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిమినల్ కేసులను అధిక మొత్తంలో రాజీ పరచాలని పోలీసులకు సూచించారు. అదేవిధంగా న్యాయవాదులకు సివిల్ కేసులను అధిక మొత్తంలో రాజీపరచాలని సూచించారు. రాజీమార్గమే రాజా మార్గమని తెలియజేస్తూ కక్షిదారులకు లోక్ అదాలత్ ఒక సువర్ణ అవకాశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి రజనీ, సీనియర్ సివిల్ జడ్జి జి కళార్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీలత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాల్ రెడ్డి, జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు తదితర జిల్లా పోలీసులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం






**సంగారెడ్డి , జూన్ 5 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.భవాని చంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈరోజు కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి అదనపు జిల్లా జడ్జి శ్రీమతి కే జయంతి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది మరియు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ జడ్జి గారు మాట్లాడుతూ పర్యావరణం అంటే మన చుట్టూ ఉండే సహజ వాతావరణన్ని ఇందులో గాలి, నీరు, నేల, వృక్షాలు, జంతువులు, మానవుడిలా అన్ని అంశాలు కలిసి ఉంటాయని పర్యావరణం మనకు జీవనాధారం అని చెప్పొచ్చు ప్రతి జీవిత జీవనానికి అవసరమైన వనరులు ఈ పర్యావరణం ద్వారానే పొందుతారు ఈ కారణంగా పర్యావరణం ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకమైన ప్రాధాన్యతను సంపాదించింది ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటారు ఈరోజు పర్యావరణ పరిరక్షణకు సంబంధించి అవగాహన పెంచడం కోసం వివిధ దేశాలు సంస్థలు ప్రజల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి అని అన్నారు.

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని వర్షాకాలంలో మొక్కలు నాటి రాబోయే తరానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన అవసరం మనపై ఉందన్నారు ఇప్పుడున్న పరిస్థితుల్లో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు మొక్కలను పెంచడంతో స్వచ్ఛమైన గాలి లభిస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమం నందు మొదటి అదనపు జిల్లా శ్రీమతి కే జయంతి గారు, రెండో అదనపు జిల్లా జడ్జ్ శ్రీ పిపి కృష్ణార్జున గారు, మూడో అదనపు జిల్లా జడ్జి శ్రీమతి సునీత రవీంద్రారెడ్డి గారు, నాలుగో అదనపు జిల్లా జడ్జి శ్రీమతి లావణ్య గారు, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి శ్రీ %ణం=% తేజో కార్తీక్ గారు, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి దీప్తి గారు, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అనిత గారు, జూనియర్ సివిల్ జడ్జ్ మొబైల్ కోర్ట్ శ్రీమతి టీ దుర్గా రాణి గారు, బారాసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి గారు, న్యాయవాదులు కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 'షైన్స్'ను విడుదల చేసిన ఐటీసీ సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్




**హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ ఫుడ్ విభాగ ఉత్పత్తుల సంస్థ ఐటీసీ సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్, తమ మామ్స్ మ్యాజిక్ షైన్స్ షైనీ బటర్(వెన్న) కుకీని విడుదల చేసినట్లు ఐటీసీ లిమిటెడ్ బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది బటర్ కుకీ ప్రియులకు ఆనందకరమైన కొత్త అనుభవాన్ని అందిస్తామనే వాగ్దానం చేస్తోందన్నారు. ఒక తల్లి తన బిడ్డలో ప్రతిభను బయటకు తీసుకువచ్చినట్లే, ఈ కరకరలాడే, వెన్నతో కూడిన కుకీని సున్నితమైన చక్కెర గ్లేజింగ్ ద్వారా ప్రత్యేకంగా తయారు చేశారని పేర్కొన్నారు. ఇది కుకీ యొక్క మెరుపును సజీవంగా తెస్తుందన్నారు. దీని కోసం, మామ్స్ మ్యాజిక్ నదియా మొయిదుతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కొత్త టీవీసీని విడుదల చేసినట్లు తెలిపారు. రుచి, ఆకృతిని పెంచే ప్రత్యేకమైన మెరిసే చక్కెర గ్లేజింగ్‌తో రూపొందించబడిన, ఈ కుకీలో నోరూరించే వెన్న నింపబడిందని, కుకీ కొరికిన ప్రతిసారీ మహోన్నతమైన, సంతృప్తికరమైన రుచిని అందిస్తుందన్నారు. దీనిలోని కరకరలాడే ఎనిమిది పొరలు ఒక ప్రత్యేకమైన, నోటిలో కరిగిపోయే అనుభవాన్ని సృష్టిస్తాయి, అసమానమైన ట్రీట్‌గా మారుస్తాయని తెలిపారు. రోజువారీ స్నాక్స్ అనుభవాన్ని షైన్స్ మెరుగుపరుస్తుందన్నారు. ఇది పగటిపూట తినడానికి, టీ-టైమ్ క్షణాలను ఆస్వాదించటానికి సరైన అనుబంధంగా మారుస్తుందన్నారు.

## పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి,పర్యావరణాన్ని కాపాడాలి**

**పర్యావరణ పరిరక్షణకు పేపర్ కప్పులకు బదులుగా గాజు గ్లాసులు వాడాలి**

**గండిపేట వెల్ఫేర్ సొసైటీ మెంబెర్ రాజశ్రీ పిన్నమనేని**





**మొయినాబాద్ :జూన్05(ప్రజా జ్యోతి )**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పునస్కరించుకొని మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరులో గండిపేట్ వెల్ఫేర్ సొసైటీ ఎన్ జి ఓ( ఎస్ డబ్లు ఎమ్ యూనిట్) ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా గండిపేట వెల్ఫేర్ సొసైటీ మెంబెర్ రాజశ్రీ పిన్నమనేని మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు పేపర్ కప్పులకు బదులుగా గాజు గ్లాసులు వాడాలి ఉస్మాన్ సాగర్ మరియు హిమాయత్ సాగర్ రిజర్వాయర్ల చుట్టుపక్కల గ్రామాలలో మేము మున్సిపాలిటీల నుండి సేకరించిన చెత్త నుండి తడి, పొడి మరియు తిరస్కరణ వ్యర్థాలను ప్రాసెస్ చేసి పర్యవరాన్ని సంరక్షిస్తుంటాము . మొయినాబాద్ మున్సిపాలిటీలోని గండిపేట పక్కన ఉన్న చిల్కూర్ గ్రామంలో అలాంటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది

చిలుకూరు లో ప్రభుత్వానికి చెందిన స్థలం పక్కనే ఉన్న భూమిలో డంపింగ్ చేయడంతో చుట్టుప్రక్కల భూములు, నీరు కలుషితం అవుతున్నాయి కాబట్టి ఈ భూమిని చదును చేసి పార్కుగా మార్చాలని , జవహర్ నగర్‌లోని వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు చెత్తను బదిలీ చేసి, వ్యర్థాలను ప్రాసెస్ చేయాలని రామ్‌కి ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్‌ని మేము కోరాము. చెత్తను వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కి తరలించినందుకు రామ్‌కీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాము.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న క్లీనప్ మరియు ప్లాంటేషన్ డ్రైవ్‌ని నిర్వహించి, కొత్త సదుపాయంలో కార్యకలాపాలను ప్రారంభించాము.

## జూన్ 8న యూపీఎస్సీ సివిల్స్ ర్యాంకర్లతో ముఖాముఖి



**హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్, అడిషన్ డిజి లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్ చేతుల మీదుగా యూపీఎస్సీ సివిల్స్‌లో విజయం సాధించిన 20 మందికి ర్యాంకర్లకు జూన్ 8వ తేదీ (ఆదివారం) హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సన్మానం చేయనున్నారు. అనంతరం యూపీఎస్సీ సివిల్స్ 2024 ర్యాంకర్లతో ముఖా ముఖి కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమం ద్వారా సివిల్స్ ర్యాంకర్లు తమ అనుభవాలను సివిల్స్ ప్రిపేరయ్యే అభ్యర్థులకు అందించనున్నారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిపేరయ్యే అభ్యర్థులు ఇలాంటి గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కృష్ణ ప్రదీప్ 21%ర్% సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్, డైరెక్టర్ భవాని శంకర్, సీనియర్ ఫ్యాకల్టీ గణేష్ గారు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రదీప్ 21%ర్% సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్, డైరెక్టర్ భవాని శంకర్, సీనియర్ ఫ్యాకల్టీ గణేష్ గారు జూన్ 8వ తేదీ (ఆదివారం) జరిగే సన్మానం కార్యక్రమంకు సంబంధించిన ఫోస్టరను విడుదల చేశారు.

**చైర్మన్ కృష్ణ ప్రదీప్ గారు మాట్లాడుతూ...**

లైఫ్ టైం సర్వీస్ అనేది కృష్ణ ప్రదీప్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ప్లాన్ చేస్తుందన్నారు. ఈ సర్వీస్ ఆన్‌లైన్, అఫ్‌లైన్ క్లాసు ద్వారా అందిస్తామన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు త్వరగా ప్రారంభించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



వనపర్తి ప్రతినిధి, జూన్ 05 (ప్రజా జ్యోతి): వనపర్తి పట్టణం నుండి వెళ్లే పాన్గల్ పెబ్బేర్ రోడ్డు విస్తరణ పనులు త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్లో రోడ్డు విస్తరణ పనులపై సమీక్ష నిర్వహించారు. పానగల్ రోడ్డు కు సంబంధించి మొత్తము ఎంత మంది స్థలాలు కోల్పోతున్నారు వారికి ఇప్పటి వరకు అందజేసిన సహకారం పై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పానగల్ రోడ్డు విస్తరణకు సంబంధించి 63 మంది స్థలాలు కొంత వరకు కోల్పోతున్నారని అందులో ఇప్పటికే 22 మందికి రెండు పడకల ఇళ్లు కేటాయించినట్లు మున్సిపల్ కమిషనర్ వివరించారు. కొత్తగా మరో 18 మంది డబుల్ బెడ్ రూమ్ అడుగుచున్నారని, 24 మంది ప్లాట్ అడుగుచున్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇందులో 8 మందికి పూర్తిగా స్థలం కోల్పోతున్న వారు ఉన్నట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ కొంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, లేదా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని, మిగిలిన వారికి టి.డి.ఆర్. బాండ్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. పెబ్బేరు రోడ్డు పై మాట్లాడుతూ 80 ఫీట్ల రోడ్డుకు కొలతలు తీసుకోవాలని, స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండవ దఫా నోటీసులు జారి చేసి పనులు త్వరగా ప్రారంభించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎ.ఈ పావని, ఇతర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన భవిష్యత్తుకు భద్రత

## ఎంసీ పల్లి మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్



శామీర్ పేట్, జూన్ 05,(ప్రజాజ్యోతి ) పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతతో పాటు మన భవిష్యత్తుకు భద్రత అని ముడుచింతలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్ అన్నారు. మేడ్చల్ జిల్లా మూడుచింతల పల్లి మున్సిపాలిటీ 100రోజుల ప్రణాళిక లో భాగంగా గురువారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కమిషనర్ ఆధ్వర్యంలో పర్యావరణం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా చేయడం వల్ల సేంద్రియ ఎరువులుగా వాడుకోవచ్చని తెలిపారు. అవసరాని కన్నా ప్లాస్టిక్‌ను ఎక్కువగా వాడుతుండటంతో భూమిపై ఉండే మునుషులకు, మూగజీవాలకు ముప్పుగా మారుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకం పట్ల ఎవరికి వారు పునఃపరిశీలించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మొక్కలను నాటాలని చెట్లను పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించాలని చెప్పారు. ప్రతి ఒక్కరు పట్టణ పరిశుభ్రతకు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేశవరం చౌక ధరల దుకాణంను పరిశీలించిన అదనపు కలెక్టర్





శామీర్ పేట్, జూన్ 05,(ప్రజాజ్యోతి) సన్న బియ్యం ఒకే సారి పంపిణీ చేయనున్నందున రేషన్ కార్డ్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్‌రెడ్డి రేషన్ డీలర్లకు సూచించారు.

గురువారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలోని చౌకధరల దుకాణాన్ని పరిశీలించి డీలరు టోకెన్ వ్యవస్థను అనుసరించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ల సమన్వయంతో బియ్యం నిల్వల ముందస్తు స్థానాన్ని అనుసరించాలని సూచించారు. మూడు నెలల కాలానికి ఒకేసారి పంపిణీ చేస్తున్నందున ప్రతి షాపులో తగినంత స్టాకును నిల్వలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని , సరిపడా స్టాక్ లేని యెడల సత్వరమే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి, తెప్పించుకోనుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కేశవరం గ్రామంలోని వరి ధాన్యం కొనుగొలు కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మూడుచింతల పల్లి మండల తహసీల్దార్ వెంకటనర్సింహా రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్, మాజీ ఎంపీటీసీ గోనె హనుమంత్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రావ్టన్ మోటార్స్‌తో హైపర్ ఎలక్ట్రిక్ ఒప్పందం




హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి) : వచ్చే 24 నెలల్లో 10 వేల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి గ్రావ్టన్ మోటార్స్‌తో ఒప్పందం కుదుర్చుకన్నట్లు హైపర్ ఎలక్ట్రిక్ సీఈఓ తల్లూరి సాయి రాహుల్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు పరశురామ్ పాకాతో కలసి ఆయన మాట్లాడుతూ మేడ్ ఇన్ ఇండియా ఈవి ద్విచక్ర వాహనాల ఉత్పత్తి కోసం ఈ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. గ్రావ్టన్ మోటార్స్ భారత దేశపు తొలి పూర్తి స్థాయి ఈవీ టెక్నాలజీ కంపెనీగా గుర్తింపు పొందిందన్నారు.

# నాయకత్వంపై కురువ వెంకట రమణమూర్తి పుస్తకం




హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి) : ప్రముఖ టెడెక్స్ వక్త, కాస్మిక్ స్టోరీ టెల్లర్, హెూలిస్టిక్ హీలర్, ఎవేర్‌నెస్ కోచ్ అయిన కురువ వెంకట రమణమూర్తి నాయకత్వంపై తాను రచించిన తాజా పుస్తకాన్ని హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. 'ఇన్‌స్పైర్, ఇంపాక్ట్, ఇగ్నైట్-లీడర్‌షిప్ ఈజ్ ఎ స్టోరీ, నాట్ ఎ టైటిల్' అనే ఈ పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకత్వాన్ని వారసత్వం కాకుండా మానవత్వ కోణంలో పునర్నిర్వచించారు. ఈ పుస్తకంలో కురువ వెంకట రమణమూర్తి నాయకత్వంలో సంప్రదాయంగా వస్తున్న మార్పులను సవాలు చేస్తూ బలమైన స్టోరీ టెల్లింగ్, లోతుగా ప్రతిబింబించడం, సజీవ అనుభవాల ద్వారా ఆయన పాఠకులకు ఓ బలమైన సందేశం ఇస్తారు. నాయకత్వాన్ని పొందే స్థానంలా చూడకూడదని, ఒక కథలా ఇముడ్చుకోవాలని చెబుతారు. కనిపించని, వినిపించని, లేదా తక్కువగా అంచనా వేసినట్లు భావించే ఎవరైనా ఇప్పుడు చర్య తీసుకోవాలని ఈ పుస్తకం చెబుతుంది.

# ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి

## వైయస్సార్ జిల్లా యువసేన అధ్యక్షుడు జయరాజు



యాచారం, జూన్ 05 (ప్రజాజ్యోతి): ప్రమాదకరంగా నెలకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని డాక్టర్ వైయస్సార్ జిల్లా యువసేన అధ్యక్షుడు పంది జయరాజ్ అన్నారు. గురువారం జయరాజు యాచారంలో మాట్లాడారు. మండల పరిధిలోని నందివనపర్తిలో ఈ ట్రాన్స్ఫార్మర్ నెలకొని ఉంది. నంది వనపర్తి నుంచి మేడిపల్లికి వెళ్లే రహదారిలో చర్చి వద్ద ప్రహరీకి ఆనుకొని ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తొలగించాలని ఇదివరకే అధికారుల దృష్టికి తీసుకెళ్ళామని అయినా అధికారుల్లో స్పందన లేదన్నారు. ట్రాన్స్ఫార్మర్ తొలగించి వెంటనే మరోచోట ఏర్పాటు చేయాలని కోరారు. రహదారి వెంట వెళ్లే బాటసారులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారని తెలిపారు. మరోవైపు మూగజీవాలకు ప్రమాదం పొంచి ఉందని, అధికారులు వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని కోరారు.

## నాటు కోళ్ల షెడ్డుపై కుక్కల దాడి..!

### 250 కోళ్ల మృత్యువాత

### రూ.2 లక్షలకు పైగా నష్టం





**నందిగామ, జూన్ 05(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో ఓ నాటుకోళ్ల పెంపక దారుడికి చెందిన 250 నాటు కోళ్లు కుక్కల దాడికి గురై మృత్యువాత పడ్డాయి. రంగాపూర్ గ్రామానికి చెందిన వనపల్లి మల్లేష్ ఓ షెడ్డులో నాటు కోళ్ల పెంపకాన్ని చేపట్టారు. షెడ్డులో దాదాపు 350 కి పైగా నాటు కోళ్లు పెంచి వాటిని మృగశిర కార్తెను పురస్కరించుకుని మార్కెట్లో మంచి డిమాండ్ను అమ్మేందుకు పోషణ చేపట్టారు. అయితే బుధవారం రాత్రి ఎం జరిగిందో తెలియదు కానీ షెడ్డులోకి కుక్కలు ప్రవేశించి మొత్తం నాటు కోళ్లను దొరికినవి దొరికినట్టుగా కొరికి చంపాయి. దీంతో కోళ్ల కళేబరాలు పలు చోట్ల చిందర వందర గా పడిపోయాయి. ఎంతో కష్టపడి కోళ్లు పెంచుతున్న వనపల్లి మల్లేష్ కు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నెల 8 న మృగశిర కార్తె కోసం ఈ కోళ్ల డిమాండ్ చాలా ఉంటుంది. ఇప్పుడు ఉన్న ఫలంగా దాదాపు రెండు లక్షలకు పైగా విలువైన నాటు కోళ్లు కుక్కల పాలు అవ్వడంతో మల్లేష్ గుండెల వేసేలా బోరున విలపిస్తున్నారు. ఆర్థికంగా నష్టపోయిన మల్లేష్ ను ప్రభుత్వం ఆదుకోవాలి అని గ్రామస్థులు కోరారు.

## ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి జూన్ 05** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి సోదరుడు యనమల కొండల్ రెడ్డి జన్మదిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కర్ణాకర్ రెడ్డి మరియు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు అనంతరం కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మద్ది చైతన్య రెడ్డి మన కింద యూనిస్ అనిల్ తదితరులు పాల్గొన్నార

## పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత

# ప్రతి ఒక్కరిపై ఉంది

### పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,జూన్ 05 (ప్రజాజ్యోతి):** ప్లాస్టిక్ వాడకం తగ్గించి,భూ తాపం తగ్గించి, మొక్కలు విరివిగా పెంచాల్సిన నైతిక భాధ్యత అందరిపై ఉంది కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీలో జీహెచ్ఎంసీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిఏసీ చైర్మన్,శాసనసభ్యులు అరేకపూడి గాంధీ, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వి.ప్రశాంతి,అధికారులు, సిబ్బంది, కాలనీవాసులతో కలిసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ పరిసరాలలో, కాలనీ పార్కు పరిసరాలలో పలు రకాల మొక్కలు నాటటం జరిగింది. అనంతరం కాలనీవాసులచే,ప్రజలచే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ అంటే ప్రకృతిని,సహజ వనరులను రక్షించడం, కాలుష్యాన్ని నివారించడం, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతను కాపాడటమని అన్నారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని సజీవంగా ఉంచటం చాలా అవసరమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ విధిగా తెలుసుకోవాలన్నారు.పర్యావరణం లేకుండా, జీవరాశుల మనుగడ సాధ్యం కాదని అన్నారు. గాలి,నీరు,భూమి,చెట్లు, జంతువులు – ఇవన్నీ పర్యావరణంలో భాగం,జీవరాశుల మనుగడకు అవసరం అని అన్నారు. పర్యావరణం కాలుష్యం లేకుండా,నీరు,గాలి పరిశుద్ధంగా ఉంటే, అందరమూ కూడా ఆరోగ్యంగా జీవిస్తామన్నారు. సహజ వనరులను అతిగా వినియోగిం చకుండా,వాటిని కాపాడుకోవడం ద్వారా భవిష్యత్తులో కూడా వాటిని ఉపయోగిం చగలమన్నారు. మనం పర్యావరణాన్ని పరిరక్షిస్తే, భవిష్యత్ తరాలు కూడా ఆరోగ్యకరమైన మరియు సుఖకరమైన జీవితం కొనసాగిస్తారని అన్నారు.గాలి,నీరు, భూమి కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.చెట్లను నాటడం ద్వారా, గాలిని శుభ్రపరచడం,నీటిని నిల్వ చేయడం వంటి చర్యలు ప్రతి ఒక్కరూ పాటించా లన్నారు.నీరు, విద్యుత్ వంటి సహజ వనరులను అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలని, పునరుత్పాదన శక్తిని పెంచేట్టు కృషి చేయాల న్నారు.సూర్యరశ్మి, గాలి వంటి పునరుత్పాదన శక్తిని ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి మేలు చేసిన వారు అవుతామని అన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించల్సిన బాధ్యత, ప్రభుత్వానిది, అధికారులది, ప్రతి పౌరుని కర్తవ్యమని అన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్, కెమికల్ రసాయనాలు, ప్లాస్ట్ అఫ్ ఫారీస్ తో చేసిన విగ్రహాలు, గృహోపకారణాలు సాధ్యమైనంత వరకు వాడకుండా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పిఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ డిప్యూటీ కమీషనర్ వి. ప్రశాంతి, ఏఎంహెచ్వో శ్రీకాంత్ రెడ్డి,స్వచ్ భారత్ మిషన్ డైరెక్టర్ యశస్వి,శానిటేషన్ సూపెర్వైజర్స్ కిరణ్ కుమార్ రెడ్డి,కిష్టయ్య, కృష్ణ, యస్ఎఫ్ఏ అచ్యుత్, వేణు,గోల్డెన్ తులిప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, సెక్రటరీ ఎస్వియన్ రాజు,లక్ష్మణ్, కచ్చావా దీపక్, రమణ, శ్రీకాంత్,విజయ్ శర్మ,

అరవింద్, షాబుద్దీన్, సంజీవ కుమార్,అశోక్ కుమార్,పద్మనాభం, విరంచి వర్మ, హేమంత్ శర్మ, దయానిధి, కృపాకర్,

మహేష్ కుమార్, సత్యనారాయణ, వెంకట్రావు,తిలక్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవ్ సేవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ రక్షణ దినోత్సవం

### పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**కూకట్ పల్లి, జూన్ 05 (ప్రజా జ్యోతి)** :ప్రపంచ పర్యావరణ రక్షణ దినోత్సవం మహాదేవ్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొంపల్లి లో ఘనంగా జరిగాయి. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ మనందరి బాధ్యతని చెట్లను నరకకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావి భవిష్యత్ తరాల కోసం వారి ఆరోగ్యం కోసం చెట్లను పెంచాలని ప్లాస్టిక్ ఇతర వాడకాలు వాడకుండా కాలుష్యాన్ని నియంత్రించాలని ట్రస్ట్ సభ్యుల్ను అన్నారు. ట్రస్టు తరపున టాటా ఏసీ వాహనాన్ని ని ఏర్పాటుచేసి ప్రజలకు ప్రకృతి గురించి కాలుష్యం గురించి అర్థమయ్యేలా రికార్డింగ్ పాటల రూపంలో ప్రరతి గల్లీ తిరుగుతూఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ. ఆర్.పి సింగ్, జాయ్ కిడ్స్ స్కూల్ ఫౌండర్ సుధా, రాకేష్,



ఆర్థోపెడిక్ హాస్పిటల్ ఫౌండర్ రాకేష్,హాస్పిటల్ ఫౌండర్ సురేఖ, విజయ సాయి, కాలేజ్ సిబ్బంది, హయతి కాలేజ్ సిబ్బంది, హాజరయ్యారు.ఇలాంటి మంచి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు హర్ష వ్యక్తం చేస్తూ ట్రస్ట్ ని అభినందించారు.మహాదేవ్ సేవ ట్రస్ట్ సభ్యులు వేముల రాకేష్, మాధవరావు, విశాల, స్వాతి, సుజాత, ప్రసన్న గీత, లక్ష్మణరావు, వివేక్, దేవేందర్, కాలనీవాసులు హాజరయ్యారు. కాలనీవాసులు మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మన అందరికీ ఉందన్నారు .అలాగే జయభేరి పార్క్ కాలనీలో రోడ్లు గుంతలు ఉన్నందున నిత్యం యాక్సిడెంట్స్ అవుతున్నాయన్నారు.

జయభేరి కాలనీలో పార్కులు లేనందున ఇక్కడ పార్కులు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు త్వరగా రోడ్లను బాగు చేసి పార్కులు ఏర్పాటు చేసి ఇక్కడ ప్రజలకు తగిన న్యాయం చేయాలని కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేశారు

# పంట మార్పిడితో అధిక దిగుబడి

### వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ చిరంజీవి, వినయ్

### ముడిమ్యాల గ్రామంలో కొనసాగిన రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమం





**చేవెళ్ల జూన్ 05(ప్రజా జ్యోతి):** పంట మార్పిడి పద్ధతులను రైతులు అవలంబిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ చిరంజీవి డాక్టర్ వినయ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ చిరంజీవి డాక్టర్ విని మండల వ్యవసాయ విస్తరణ అధికారి బాల కోటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ పిఎసిఎస్ డైరెక్టర్ పడాల రాములు పాల్గొన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులతో యూరియా వినియోగాన్ని తగ్గించాలని ఇది పురుగులను ఆకర్షిస్తుందని వివరించారు. ఎరువులు మందులను పరిమిత పరిమాణంలో ఉపయోగించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించి మట్టికి ఆరోగ్యం చేకూరుస్తుందని తెలిపారు. అధిక దిగుబడి కొరకు రైతులు పంట మార్పిడి పద్ధతులు అవలంభించాలని, అలా చేయడం వలన భూసారం పెరిగి చీడపీడలు ఉధృతి తగ్గుతుందన్నారు. పచ్చిరొ పంటల సాగు ప్రోత్సహించాలన్నారు. రైతులు పచ్చి చెరువు పంటల విత్తనాల లభ్యత ట్రాన్స్ ప్లాంటింగ్ యంత్రాలకు సంబంధించిన సబ్సిడీలపై ప్రశ్నలు అడిగారు శాస్త్రవేత్తలు విడుదల చేసిన కొత్త రకాల హైబ్రిడ్ విత్తనాలపై వివరాలు అందించారు. రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసినప్పుడు రసీదులను భద్రపరుచుకోవాలని పంట నష్టాలు వాటిల్లినప్పుడు బీమా కోసం ఉపయోగపడుతుందని సూచించారు. నీటి వృధా తగ్గించేందుకు డ్రిప్ ఇరిగేషన్ స్ప్రింక్లర్ విధానాలను పాటించాలని పర్యావరణ రక్షణకు వృక్షాలను పెంచాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# మాదిగలకు మంత్రివర్గంలో చోటు కల్పించండి

### కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిని కలిసిన మాదిగ ఎమ్మెల్యేలు



**చేవెళ్ల జూన్ 05(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో చేపట్టి మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన మాదిగ ఎమ్మెల్యేలు అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యాలయం న్యూఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ను కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే దుబ్బ సామ్యూల్ కలిసి వినతి పత్రం అందజేశారు. మాదిగలకు మంత్రివర్గంలో సరైన ప్రాధాన్యత లేదని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాదిగ ఎమ్మెల్యేలకు ఎవరికైన మంత్రివర్గంలో చోటు కల్పించిన అభ్యంతరం లేదని వారు తెలిపారు.

# భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

### భూభారతి అవగాహన సదస్సును పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి





**హుస్నాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ మనుచౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్య కలిగిన ప్రతి ఒక్కరూ మీ గ్రామంలో సదస్సు నిర్వహించే రోజున అర్జీ పెట్టుకోవాలని తెలిపారు. సదస్సులో రెవెన్యూ అధికారులకు మీ సమస్య ఏదైనా సరే క్లుప్తంగా వివరిస్తే సమస్య ఎలా, ఎప్పుడూ, ఎన్ని రోజుల్లో పరిష్కారం అవుతుందో అనే విషయాలను భూ భారతి చట్టంలో పొందుపర్చిన అంశాలు అన్నీ తెలియజేసి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు. జిల్లాలో ఈ నెల 20 వరకు నిర్వహిస్తున్న సదస్సుల్లో భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు.

భూ స్వాములతో మాట్లాడుతూ వారి సమస్య విని చట్టం ప్రకారం అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్య కలిగిన ఎవ్వరు అధైర్య పడవద్దని నూతన అర్ఓఅర్ చట్టంలో ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందనీ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు

# థియేటర్లలోకి సర్వైవల్ థ్రిల్లర్ జురాసిక్ వరల్డ్ రీబర్త్



**హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి)** జురాసిక్ వరల్డ్ త్రయం బిలియన్ డాలర్ల విజయం తర్వాత, ఐకానిక్ ఫ్రాంచైజీ కొత్త దిశలో తిరిగి ప్రాణం పోసుకుంది. యూనివర్సల్ పిక్చర్స్(వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ ద్వారా పంపిణీ చేయబడింది) గర్వంగా జురాసిక్ వరల్డ్ రీబర్త్‌ను ప్రదర్శిస్తుంది. దార్శనికుడు గారెత్ ఎడ్వర్డ్స్(రోగ్ వన్) దర్శకత్వం వహించిన ఈ చిత్రం 30 ఏళ్లకు పైగా ప్రేక్షకులను ఉత్కంఠభరితంగా చేసిన ప్రియమైన సాగా యొక్క హృదయ స్పందన పరిణామం. జురాసిక్ పార్క్ రచయిత డేవిడ్ కోప్ రాసిన ఈ సినిమాటిక్ దృశ్యంలో ప్రపంచ సూపర్ స్టార్ స్కార్లెట్ జోహన్సన్, ఎమ్మీ నామినీ జోనాథన్ బెయిలీ, రెండుసార్లు ఆస్కార్ విజేత మహర్షలా అలీ, అంతర్జాతీయ ప్రముఖులు రూపర్ట్ ఫ్రెండ్ మరియు మాన్యుయెల్ గార్సియా-రుల్ఫో వంటి పవర్‌హౌస్ తారాగణం ఉన్నారు. జూన్ 4న విడుదలై జురాసిక్ వరల్డ్ రీబర్త్ ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి దూసుకుపోతుంది. కొత్త యుగం యొక్క గర్జనకు సిద్ధంగా ఉండండి. జురాసిక్ వరల్డ్ డొమినియన్ నాటకీయ సంఘటనల తర్వాత ఐదు సంవత్సరాల తర్వాత, రీబర్త్ ప్రేక్షకులను ఒక ప్రపంచంలోకి నెట్టివేస్తుంది. స్కార్లెట్ జాన్సన్ చీకటి గతంతో కూడిన నో-నాన్సెన్స్ ఎక్స్‌పెడిషన్ కమాండర్‌గా ఎలైట్ ఎక్స్‌ట్రాక్షన్ బృందానికి నాయకత్వం వహిస్తాడు. జోనాథన్ బెయిలీ తెలివైన కానీ వివాదాస్పద జన్యు శాస్త్రవేత్తగా నటించగా, మహర్షలా అలీ ఒక రహస్యమైన ఎజెండాతో కఠినమైన మనుగడవాదిగా నటించాడు.

# ఇంటి మ్యుటేషన్ కోసం లంచం డిమాండ్

### ఏసీబీకి చిక్కిన ఇద్దరు బిల్ కలెక్టర్లు






**శామీర్ పేట్, జూన్ 05,(ప్రజాజ్యోతి)** తూముకుంట మున్సిపాలిటీలో ఇద్దరు బిల్ కలెక్టర్ లు లంచం డిమాండ్ చేసి ఏసీబీ అధికారులకు చిక్కిన ఘటన గురువారం తూముకుంట మున్సిపాలిటీ కార్యాలయం లో జరిగింది. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం తూముకుంట మున్సిపాలిటీ పరిధి శామీర్ పేట్ వార్డు లో రెండు ఇండ్ల ను కొనుగోలు చేసిన ఓ వ్యక్తి తన పేరు మీదకు మ్యుటేషన్ చేయాలని మున్సిపాలిటీ అధికారులకు దరఖాస్తూ చేసుకున్నాడు. దానికి మున్సిపాలిటీ వార్డుకార్యాలయం లో ఇద్దరు బిల్ కలెక్టర్ లు గా పని చేస్తున్న రాంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రవణ్ కుమార్ లు రూ.20 వేలు లంచం డిమాండ్ చేశారు. ఏడాదిన్నర కాలం పాటు మ్యూటేషన్ కోసం తిరుగుతున్న వ్యక్తి ఏసీబీ ని ఆశ్రయించాడు. 20,వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కేసుతో ఇంకెవరికైనా సంబంధాలు ఉన్నాయనే కోణం లో విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## కేజీబీవీలో ఇంటర్ దరఖాస్తులకు ఆహ్వానం

**కేజీబీవీ ప్రిన్సిపల్ శ్వేతా రెడ్డి**




చేవెళ్ల జూన్ 05(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్వేతా రెడ్డి తెలిపారు. గురువారం ఆమె ప్రకటనను విడుదల చేశారు. 2025 సంవత్సరం కేజీబీవీలో ఇంటర్ తరగతులు ప్రారంభం అవుతాయని ఎంఎల్టి కోర్సులో 40 సీట్లు, బైపీసీలు 40 సీట్లు ఇంగ్లీష్ మీడియం ఉంటుందని ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఇంటర్ లో బోధించడానికి అతిథి అధ్యాపకులు కావాలని వారికి డెమో ద్వారా అర్హత, అనుభవం బట్టి తీసుకుంటామని చేవెళ్లలోని కేజీబీవీలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అతిథి అధ్యాపకులు తెలుగు ఇంగ్లీష్ ఫిజిక్స్ కెమిస్ట్రీ,జువాలజీ, బాట్నీ, సంబంధిత సబ్జెక్టులలో విద్యా అర్హతలు బీఈడీ, పీజీ ఉండాలనే ప్రిన్సిపల్ శ్వేతా రెడ్డి తెలిపారు.

## గోవును జాతీయ జంతువుగా గుర్తించాలి

**మొయినాబాద్ గోరక్ష దళ్ కడుమూరి నరేందర్ రెడ్డి**



మొయినాబాద్ జూన్ 05 (ప్రజా జ్యోతి ) గోవును జాతీయ జంతువుగా గుర్తించాలని మొయినాబాద్ గోరక్షదళ్ కడుమూరి నరేందర్ రెడ్డి అన్నారు, హైందవ పూజనీయ, సకల దేవతల స్వరూపంగా కొలిచే గోవుల వంశాన్ని, గోమాతను సంరక్షించేలా చట్టం తీసుకురావాలని కోరారు. గోవును పవిత్రంగా భావించి పూజిస్తున్న కోటానుకోట్ల మంది భారతీయులు కుహన రాజకీయ పార్టీ తీరును ఎండగట్టాలన్నారు. గోవును పవిత్రంగా భావించి పూజలు చేయడం భారతీయుల సనాతన ఆచారమని గుర్తు చేశారు. రాజకీయ నాయకులు తమ స్వలాభాల కోసం కోట్లాదిమంది హిందువుల మనోభావాల కన్నా గోభక్షకులకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు. బక్రీద్ సందర్భంలో అక్రమంగా గోవులను తరలిస్తున్నారని ఆవేదన చెందారు. గోవధ నిషేధించాలని ఆర్టికల్ 48ని ఖచ్చితంగా అమలు చేయాలని, గోఆదారిత వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలని గోరక్షదళ్ కార్యకర్తలకు ప్రభుత్వం అండగా ఉండాలని మొయినాబాద్ గోరక్షదళ్ కడుమూరి నరేందర్ రెడ్డి అన్నారు,

## రైతుల సమస్యల పరిష్కార వేదిక

**రెవెన్యూ సదస్సులో పలువురు రైతుల వినతులు**

**వివరాలు వెల్లడించిన తహశీల్దార్ తారా సింగ్**



తాండూర్ జూన్ 5 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులలో పలువురు రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారని తాండూరు తాహశీల్దార్ తారా సింగ్, డిప్యూటీ తాహశీల్దార్ లలిత వివరించారు. గురువారం రోజు మండలంలోని బిజ్వార్,బొంకూర్, గౌతాపూర్, గోపాన్ పల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు జరిగిన రెవెన్యూ సదస్సులలో రైతులు వివిధ భూ సమస్యల పరిష్కారం కోసం 26 దరఖాస్తులు సమర్పించారని చెప్పారు. ఇట్టి దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం ఆన్లైన్లో పొందుపరచడం జరిగిందని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప, రెవెన్యూ అధికారులు,పలువురు రైతులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం




**చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య**

**గ్రామాలలో రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి**

చేవెళ్ల జూన్ 05(ప్రజా జ్యోతి): భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని న్యాలట, కమ్మెట గ్రామాలను రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. న్యాలట గ్రామంలో ఎమ్మార్వో నేతృత్వంలో రెవెన్యూ సదస్సులో 25 దరఖాస్తులు స్వీకరించామని, కమ్మెట గ్రామంలో నయాబ్ తహసిల్దార్ రాజేంద్ర నేతృత్వంలో 32 దరఖాస్తులను స్వీకరించారని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో రైతులకు సంబంధించిన భూ సమస్యలను ఎమ్మార్వో వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తున్నామని తెలిపారు. గ్రామాలలో రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ హక్కులు కలిగి ఉన్న వారికి ఈ చట్టం ద్వారా తగు న్యాయం జరుగుతుందన్నారు. రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు నిర్వహించే గ్రామాలు చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఎమ్మార్వో నేతృత్వంలో మున్సిపల్ కార్యాలయంలో అలాగే మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో నాయబ్ తాసిల్దార్ నేతృత్వంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు.

# ప్రాణవాయువు నందించే మొక్కలు నాటాలి

**మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్**



శామీర్ పేట్, జూన్ 05,(ప్రజాజ్యోతి) స్వచ్ఛమైన ప్రాణవాయువు, ఆక్సిజన్ పొందడానికి ప్రతీ ఒక్కరూ మొక్కలు పెంచాలనీ, పర్యావరణం కలుషితం కాకుండా ప్రతీ ఒక్కరూ జాగ్రత్త వహించాలని మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకుని,మూడుచింతలపల్లి మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు తప్పెట్ల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలో గల ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నంద్యాల శ్రీనివాస్,మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చావ్ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ చారి,జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు సుధాకర్ నాయక్,కిసాన్ మోర్చా నాయకుడు దయాకర్,గుగులోతు వెంకటేష్,సింగం విజయలక్ష్మి,మచ్చేందర్ రెడ్డి,హనుమంతు,దొండ మహేష్, పరమేష్ గౌడ్,శ్రీశైలం జగన్మోహన్ రెడ్డి,బాబు, బూరుగు నరసింహులు, సంజయ్ గౌడ్,వెంకటేష్, సత్యనారాయణ,రవి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైండ్‌ఫుల్ మార్నింగ్స్ కోసం టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ చొరవ

**పర్యావరణ అనుకూల చొరవతో వినూత్న కార్యక్రమం..**




ఖైరతాబాద్,జూన్5(ప్రజాజ్యోతి) : సృజనాత్మకతను సామాజిక బాధ్యతతో మిళితం చేస్తూ, టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ ఆధ్వర్యంలో ఓ వినూత్నమైన, ఉపకరమైన పర్యావరణ ప్రచారానికి శ్రీకారం చుట్టింది. మహావీర్ హాస్పిటల్‌తో కలిసి చేస్తున్న ఈ చొరవ ప్రతీ రోజు ప్రారంభాన్ని పచ్చదనంతో ప్రారంభించేలా ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని నిర్వాహకులు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.., మహావీర్ హాస్పిటల్ దంత విభాగం ద్వారా పర్యావరణహితమైన బంబూ (వెదురు) టూత్‌బ్రష్‌లు, దీనిపైన అవగాహన కల్పించే సమాచార కరపత్రాలను రోగులు మరియు సందర్శకులకు పంపిణీ చేయనున్నారు. ఈ ప్రయత్నం ద్వారా ప్రతి ఉదయాన్ని 'మైండ్‌ఫుల్ మార్నింగ్'గా మలచుకునేలా ప్రజలకు చైతన్యం కల్పించడమే లక్ష్యం అన్నారు. టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ ఆధ్వర్యంలో పొందించి ప్రారంభించబడి, మహావీర్ హాస్పిటల్ సహకారంతో విజయవంతంగా అమలుపర్చుతున్న ఈ ప్రచారం., "ప్రతి సంవత్సరం లక్షలాది మంది వినియోగిస్తున్న ప్లాస్టిక్ టూత్ బ్రష్‌లు లోతట్టు ప్రాంతాలు సహా మహాసముద్రాలలోకి చేరుతున్నందున పర్యావరణంపై వాటి హానికరమైన ప్రభావాన్ని హైలైట్ చేయడమే" లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో బయోడిగ్రేడబుల్ వెదురు బ్రష్‌లు స్థిరమైనవే కాకుండా ఆరోగ్యకరమైన చిరునవ్వు చిరునామాగా నిలుస్తూ పచ్చని భూమి కోసం సురక్షితమైవిగా పనిచేస్తాయన్నారు .

## ఘనంగా ముగిసిన శ్రీ గురు పీఠం విగ్రహ

# ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు

**ముఖ్య అతిథులుగా విశ్వ యోగి విశ్వంజీ మహారాజ్**

**ప్రభుత్వ సలహాదారుడు కే సి వేణుగోపాల్ దంపతులు**

**నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 05** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠంలో దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం మూడు రోజుల లోభాగంగా మూడవ రోజు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ద గోనిజిన్నారం శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య గవ్యాంత పూజలు, మార్జనలు,వాస్తు పూజ,వాస్తు హోమము,వాస్తు బలి పర్యగ్నికరణ,గ్రామ ప్రదక్షిణ,లక్ష గోధారణ,జలాధివాసము,క్షీరాధివాసము, నీరాజన, మంత్రపుష్పములు,తీర్థ ప్రసాద వినియోగము. ధాన్యాధివాసము ,శాంతి కుంభ స్థాపనలు,శాలార్చన, మంటపార్చన,మూర్తిహోమ, శాంతిహోమ,దిశాహోమ,అంగ ప్రత్యంగ హోమములు, వస్త్రాధి వాసము,పాలాదివాసము,హారతి మంత్రపుష్పము వంటి కార్యక్రమాలు వేద పండితుల మధ్య మూడవ రోజు పూజకార్యక్రమాలు కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దత్తస్వరూపులు శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ విశ్వ గురుపీఠం,విశ్వనగరం,గుంటూరు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో శ్రీ దత్తాత్రేయ స్వామి, మరియు శ్రీ సాయి బాబ దేవాలయమునకు వచ్చిన భక్తులకు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి పుణ్య దంపతులు గురు పీఠం ట్రస్ట్ సభ్యుల సహకారంతో దర్శనమునకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు కే సి వేణుగోపాల్,నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి,సీఐ రంగా కృష్ణ గౌడ్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,శివ్వంపేట ఎమ్మార్వో కమలాద్రి,శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పబ్బ రమేష్ గుప్తా,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్,శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రమాదేవి సూర్యం కుమార్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,పబ్బ మహేష్ గుప్తా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంతోష్ గుప్త,మారెళ్ళ మోహన్రావు,నోముల హనుమాన్,రాజ్యం





బిక్షపతి,శాస్త్రుల వామన్ శర్మ,కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్,వేద పండితులు మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెట్లను నాటటం ప్రతి ఒక్కరి బాధ్యత

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్ జూన్ 05 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ చెట్లను నాటి, పర్యావరణాన్ని సంరక్షించేందుకు బాధ్యతగా వ్యవహరించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. మానవ మనుగడకు పచ్చదనం అనివార్యమని, అందరు కలిసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే స్వయంగా చెత్తను శుభ్రం చేసి, ప్లాస్టిక్ సంచులను సేకరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, “మన చుట్టూ పరిశుభ్రతను కాపాడుకోవాలి. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం ద్వారా మన ఆరోగ్యానికే హానికరం. మొక్కలను నాటి పర్యావరణాన్ని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి,” అని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మాజీ వైస్ ఛైర్మన్ దారం శంకర్ సెట్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్ అలీ, సద్దాం, కౌన్సిలర్ శంకర్ ముదిరాజ్, సర్దార్ నాయక్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీలో జాప్యం లేకుండా చూడాలి

**చౌక ధర దుకాణంను**

**పర్యవేక్షించిన కలెక్టర్ మను చౌదరి**





**హుస్నాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామంలోగల 3811012 నెం. చౌక ధర దుకాణంలో ప్రజా పంపిణీ వ్యవస్థ కింద రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు మాసాలు అనగా జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రేషన్ కార్డుదారులను పంపిణీ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని బియ్యం నాణ్యత గురించి ఆరా తీశారు. చౌక ధర దుకాణ డీలర్ ను ఇపాస్ డివైసు లో కొత్తగా వచ్చిన సాఫ్ట్వేర్ ని పని విధానం గురించి ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు నెలల బియ్యం అనగా జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ ఒకేసారి ఈ నెలలో జరుగుతుందని, పంపిణీ ఈనెల చివరి తేదీ 30 వరకు జరుగుతుందని కార్డుదారులకు తెలియజేశారు. పంపిణీ విషయంలో ఎటువంటి జాప్యం, ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని సంబంధిత అధికారులను, డీలర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, సహాయ పౌరసరఫరాల అధికారి, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్, హుస్నాబాద్ డిప్యూటీ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ నాగేష్**





**అల్లాదుర్గం జూన్ 05 ( ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్ కోరారు. మండల పరిధిలోని సీతానగర్ గ్రామంలో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను రైతులకు వివరించారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు భూభారతి చట్టం అమలు చేస్తుందన్నారు. భూముల సమస్యలు పరిష్కారం కోసం సదస్సులు లో దరఖాస్తులు స్వీకరించి, అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువులోపు సమస్య పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సదస్సులును రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మొక్కలు నాటిన అడిషనల్ కలెక్టర్**

మండల పరిధిలో సీతానగర్ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నాగేష్ మొక్కలు నాటారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని, సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 05: శివ్వంపేట మండలం పిలుట్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ నాయిని దామోదర్ రెడ్డి నిన్న సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది.అతని మరణ వార్త తెలుసుకొని దామోదర స్వగ్రామమైన పిలుట్ల చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి.మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,వారి వెంట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్,యాద గౌడ్,మాజీ సర్పంచ్ పెద్దపులి రవి,చింత స్వామి,శేఖర్ గౌడ్,పిల్లి శివకుమార్,వినోద్,నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి.వి. శ్రీనివాస్ రావు






మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) జూన్ 05 : మెదక్ జిల్లా నూతన ఎస్పీగా డి.వి. శ్రీనివాస్ రావు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ గా పనిచేస్తూ బదిలీ పై మెదక్ జిల్లా కు వచ్చారు. ఇక్కడ ఉన్న ఎస్పీ ఉదయ్ కూమర్ రెడ్డి మే 31న పదవి విరమణ పొందిన విషయం తెలిసిందే, నూతన ఎస్పీ కి జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఆధ్వర్యంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ , తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్, ఎఆర్ డియస్పి రంగా నాయక్, మరియు జిల్లాకు చెందిన సీఐలు మరియు ఎసై లు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

**మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.**



శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్,05. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం శబాష్ పల్లి గ్రామానికి చెందిన సోమగారి ఆగమయ్య చిన్న కూతురు శిల్ప వివాహానికి మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార్వతి సత్యం,బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు భిక్షపతి, మొహమ్మద్ ఇస్మైల్, గుడికందుల నర్సిములు,మార్థమన్ వెంకటేష్, మహేష్,సురేష్,కుమార్,ఉస్మాన్,భిక్షపతి,నరేష్ భాస్కర్,శేఖర్,నాగరాజ్,విజయ్, మధు,ప్రశాంత్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే పర్యావరణం



### క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం

### పేద కుటుంబాలకు అండ అఖిల రాజ్ ఫౌండేషన్

రాయపోల్ జూన్ 5 ప్రజా జ్యోతి పర్యావరణ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కూకట్ పల్లి ఎస్ ఐ తౌడ సత్యనారాయణ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామ పరిధిలోని కాసులాబాద్ రోడ్డులో ఉన్నటువంటి శ్రీ లలితా పరమేశ్వరి ఇండస్ట్రీస్ రైస్ మిల్ ప్రాంగణంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్ ఆవరణలో 500 వందల మొక్కలు నాటినట్లు తెలిపారు. నాటిన మొక్కలను పరిరక్షిస్తే అవి మానవ, జంతు జలాన్ని కాపాడుతాయని చెప్పారు. వచ్చేది వర్షాకాలమని ఇంటి పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలని కోరారు. అనంతరం చీకోడ్ గ్రామానికి చెందిన ఇనుప లీలావతి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆమెకు రూ. 6వేలను, పండ్లు, బ్రేడ్స్ ను అంద చేసి ప్రతి నెల మెడ్సిన్ కు అయ్యే ఖర్చులు అందిస్తామని హామీ ఇచ్చారు. హబ్సిపూర్ గ్రామానికి చెందిన జోగు సాగర్ గాయపడిన విషయాన్ని తెలుసుకొని పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్తలు చింత రాజు, నల్ల శ్రీనివాస్, అఖిల రాజ్ ఫౌండేషన్ మెంబర్లు ఇనుప రవి, బిట్ల భాస్కర్, చెన్న రాజు, పుట్టరాజు, సాయి, గండికోట దేవరాజ్, కంకణాల చంద్రం, కోమిరే నరేష్, బీమరి రాజు, ఎండీ షాదుల్, బండ చిన్న నర్సింలు,తౌడ నరేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పట్టించుకోని మేయర్

### డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



ఎల్బీనగర్ జూన్ 5 ప్రజా జ్యోతి ప్రతినిధి కౌన్సిల్ ముగిసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద కార్పొరేటర్ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ మేయర్ సభ రాత్రి 10 గంటల వరకు కొనసాగిస్తామని చెప్పారు కానీ, కాంగ్రెస్, టిఆర్ఎస్ మరయు ఎంఐఎం సభ్యులు 10 మంది కూడా సభలో లేకపోవడంతో మా బిజెపి కార్పొరేటర్లు 30 మంది ప్రస్తుత సభలో ఉండడంతో, ఎక్కడ సమస్యలు లేవనెత్తి ఇంకా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు అని చెప్పి 7 గంటలకే కౌన్సిల్ ను ముగించడం బాధాకరంగా భావిస్తూ, నగరంలో ఎన్నో సమస్యలు ఉన్నా కానీ సమస్యలను లేవనెత్తకుండా కొనసాగుతున్న సభలో నుండి ఇతర పార్టీ నాయకులు వెళ్లిపోవడం విచిత్రంగా ఉందని భావిస్తూ మేయర్ మరియు అధికారులు వెంటనే మేము లేవనెత్తిన సమస్యలపై దృష్టి సారించి పరిష్కార దిశగా ముందుకు వెళ్లాలని బిజెపి కార్పొరేటర్లు తో కలిసి తెలియజేశారు

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### అఖిలరాజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మొక్కలు నాటిన తౌడ సత్యనారాయణ



రాయపోల్ దుబ్బాక ప్రజాజ్యోతి జూన్ 5 ఆరోగ్య కరమైన మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని సంరక్షించాలని అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా దుబ్బాక మండలం హబ్సి పూర్ లో రైస్ మిలర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి 500 మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటిన చేతులు తరతరాలకు ఆరని జ్యోతులని తెలిపారు. రేపటి తరం ఆరోగ్య%శీ% నేటి తరం వారిపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. మానవుడు తన స్వార్థం కోసం అడవులు విచ్చలవిడిగా నాశనం చేయడం మూలంగా వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిందని పేర్కొన్నారు. విటన్నిటిని అడిగ్మించాలంటే మొక్కలు నాటడం ఒక్కటే మార్గం అని అన్నారు. కాగా అంతకు ముందు దుబ్బాక మండలం పెద్ద చికోడ్ గ్రామానికి చెందిన లీలావతి అనే క్యాన్సర్ బాధితురాలికి 6 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం హబ్సిపూర్ లో రోడ్డు ప్రమాదం లో గాయపడిన యువకుడు సాగర్ ను పరామర్శించారు.

## అమృత్ 2.0 ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం

### ఎమ్మెల్యే పి. సంజీవరెడ్డి



కల్హేర్ జూన్ 5 ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా లోని పట్టణంలో అమృత్ 2.0 ద్వారా నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా అందిస్తామని నారాయణ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి . పురపాలక సంఘం 1వ వార్డు చాంద్ ఖాన్ పల్లి లో అమృత్ 2.0 లో భాగంగా నూతన పైప్ లైన్ పనులను ప్రారంభించారు. మాట్లాడుతూ.. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి రూ. 13.5 కోట్లతో అమృత్ 2.0 పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో నీటి సరఫరాకు పైప్ లైన్ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. అమృత్ 3.0 కు కూడా ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో నీటి ఎద్దడి లేకుండా నారాయణఖేడ్ ను తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మేనేజర్ వెంకట శివయ్య, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, కాంట్రాక్టర్ సాల్మాన్ రాజ్, నాయకులు ముదిరాజ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

### భూభారతి అవగాహన సదస్సును పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి



**హుస్నాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలంలోని మహమ్మ దాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ మనుచౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్య కలిగిన ప్రతి ఒక్కరూ మీ గ్రామంలో సదస్సు నిర్వహించే రోజున అర్జీ పెట్టుకోవాలని తెలిపారు. సదస్సులో రెవెన్యూ అధికారులకు మీ సమస్య ఏదైనా సరే క్లుప్తంగా వివరిస్తే సమస్య ఎలా, ఎప్పుడూ, ఎన్ని రోజుల్లో పరిష్కారం అవుతుందో అనే విషయాలను భూ భారతి చట్టంలో పొందుపర్చిన అంశాలు అన్నీ తెలియజేసి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు. జిల్లాలో ఈ నెల 20 వరకు నిర్వహిస్తున్న సదస్సుల్లో భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. భూ స్వాములతో మాట్లాడుతూ వారి సమస్య విని చట్టం ప్రకారం అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్య కలిగిన ఎవ్వరు అధైర్య పడవద్దని నూతన అర్ఓఅర్ చట్టంలో ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందనీ సూచించారు.

కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక డంపులపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**జూన్ 5 ప్రజా జ్యోతి సిద్ధిపేట కొండపాక :** అక్రమ ఇసుక డంపులపై టాస్క్ ఫోర్స్ పోలీసులు, దాడులు నిర్వహించి 65 టన్నుల ఇసుకను పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కుకునూర్ పల్లి పోలిస్ స్టేషన్ పరిధిలోని కొండపాక స్టేజ్ సమీపంలోని వడ్డెర కాలనిలో కొండపాక మండలం రవీంద్ర నగర్ విశ్వనాధ్ పల్లి గ్రామానికి చెందిన పోచయ్య అనుమతి లేకుండా ఇసుక డంపు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకడంపు చేస్తున్నరని నమ్మదగిన మేరకు రైడ్ చేసి ఇసుక డంపు స్వాధీనం చేసుకున్నారు.

## నూతన విద్యా సంవత్సరానికి ముందే కొత్త పుస్తకాలు




**మోమిన్ పెట్ జూన్ 5( ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వపాఠశాలలకు పంపేలా చర్యలు నూతన విద్యా సంవత్సరానికి ముందే నూతన పాఠ్య పుస్తకాలు పాఠశాలలకు వచ్చేసాయి. గురువారం నాడు మోమిన్ పేట్ మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రాథమిక పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలలకు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పుస్తకాలు రావడంతో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి రమేష్, నాగేశ్వర్ సిఆర్ పి లు శ్రీనివాస్, బిచ్చయ్య మండల వనరుల కేంద్రం సిబ్బంది జహంగీర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 05 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,పెంటల ఉదయ్ భాస్కర్,సౌజన్య వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,హరికృష్ణ,వికారాబాద్ జిల్లా అంబేద్కర్ సంఘాల నాయకులు సురేష్,వీరంపల్లి రాజు, పల్లె మౌని హనుమంతు,పెంటల చంద్రయ్య,పెంటల చెన్నయ్య, పెంటల శేఖర్,మైబు,లక్ష్మయ్య బంధుమిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు డా,రాజశేఖర్ రెడ్డి




**మోమిన్ పేట్ జూన్ 5 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామ బిజెపి అధ్యక్షుడు నీలి మహేందర్ ముదిరాజ్ నూతన గృహ ప్రవేశం సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. తమ పిలుపు మేరకు తన గృహ ప్రవేశం సందర్భంగా హాజరైన రాజశేఖర్ రెడ్డి మరియు నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి, బాలరాజ్, నీలి బిచ్చయ్య , దయాకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ రహిత అనంతగిరి కావాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,





**ధారూర్ జూన్ 05(ప్రజా జ్యోతి )** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా అటవీ శాఖ ప్లాస్టిక్ రహిత అనంతగిరిగా ఉండాలనే పిలుపుతో గురువారం శ్రీ సత్యసాయి సేవా సమితి,కేరెల్లి,బాలవికాస్ విద్యార్థులు,యువకులు సేవలో పాల్గొనడం జరిగింది. అనంతగిరి మొదటి ఘాట్ నుండి అనంత పద్మనాభ స్వామి ఆలయం వరకు రోడ్డు కు ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ జ్ఞానేశ్వర్,శ్రీ సత్యసాయి గ్రామీణ సర్వజనిక కేంద్రం,కేరెల్లి ప్రధాన కార్యదర్శి ఎం,ప్రేమ్ కుమార్,సేవాదళ్ సభ్యులు శశిధర్ రెడ్డి నవరత్న రెడ్డి రాజేందర్రెడ్డి,ఇంద్రారెడ్డి, నరసింహా రెడ్డి,బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### మండల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ వెల్లడి





**మోమిన్ పేట్ జూన్ 5 (ప్రజా జ్యోతి)** రెవెన్యూ సదసు మోమిన్ పెట్ జూన్ 5 ప్రజా జ్యోతి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దే శంతోనే ప్రభుత్వం గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరు గుతుందని మోమిన్ పెట్ మండల తహసీ ల్దార్, రవీందర్, డిప్యూటీ తహసీల్దార్, సురేష్ కుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని, అమ్రాది కలన్ , అమ్రాద్ది కుర్దుగ్రామాల్లో సదస్సులు నిర్వ హించారు. ఆయా గ్రామాల్లో రైతులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీక రించేందుకు, కౌంటర్లను ఏర్పాటు చేశామ న్నారు. దరఖాస్తుదారులకు, సహకరిం చేలా, హెల్ప్ డెస్క్ ను, అందుబాటులో ఉంచి, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, దరఖాస్తులను, రిజిస్టర్లలో నమోదు చేస్తూ, పూర్తి డాటా ను ఆన్లైన్లో పొందుపరుస్తు న్నామన్నారు. ప్రభుత్వ మార్గదర్శ కాలను, తూచా తప్పకుండా, పాటిస్తూ నూతన ఆర్ఆర్ చట్టం, నిబంధనల ప్రకారం, దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిశీలన, విచారణ ప్రక్రి యలను నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, గోవర్ధన్, సరిత, జూనియర్ అసిస్టెంట్లు, మహేష్ గౌడ్, అలివేలు, రెవెన్యూ సిబ్బంది, కార్యద ర్శులు తదితరులు పాల్గొన్నారు

## దళితులకు మద్దతుగా ప్రజా సంఘాలు

### ఈ నెల 9న తాండూర్ డీస్పీ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం

### కేవీపీస్,సీఐటీయూ, ఎమ్మార్పీ ఎస్, దళిత ప్రజా సంఘాలు



**తాండూర్ జూన్ 05 ప్రజా జ్యోతి:-** తాండూర్ మండలం బెల్కటూరు గ్రామంలో జరిగిన పెండ్లి వేడుకలను అడ్డుకుని దళితులను అవమానించిన అభ్యర్థులకు నిరసనగా ఈనెల 9న తాండూరు డిఎస్పి కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహిస్తామని కేవిపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్ లు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులను అవమానించిన వ్యక్తులపైన చర్యలు తీసుకోకపోతే ఈ నెల 9న నిరసనదన చేపడతామని చెప్పారు. ఇట్టి నిరసన ధర్నా ఉదయం 10 గంటలకు తాండూర్ బస్టాండ్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తాండూర్ డీఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో అశోక్,నవీన్, ఎమ్మార్పీఎస్ నాయకులు నరేష్,వెంకటేష్,నరసింహ, శంకర్,పవన్,పల్లె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.